

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 16, జూలై 2025 | 16 పేజీలు

## హన్మకొండలో ఏసీబీ సోదాలు...



సహస్ర ఇన్ఫ్ర కార్యాలయంలో తనిఖీలు 2లో

# 'పంచాయతీ'కి సన్నద్ధం!



గ్రామాల్లో నెలకొంటున్న ఎన్నికల హడావుడి

- ఎన్నికల సిబ్బంది.. డేటా సిద్ధానికి కసరత్తు కలెక్టర్లను ఆదేశించిన ఎన్నికల సంఘం
- స్థానిక ఎన్నికలపై స్పష్టత ఇచ్చిన ముఖ్యమంత్రి
- ఎన్నికలకు సమాయత్తమవుతున్న రాజకీయ పక్షాలు
- యువతకు ఎన్నికల్లో ప్రాధాన్యత ఇచ్చేలా బిఆర్ఎస్ నిర్ణయం
- సంక్షేమ పథకాల ప్రచారంపై అధికార పార్టీ ఫోకస్
- ఒంటరి పోరుకు బిజెపి నిర్ణయం

వివరాలు : 2లో....

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ఆరంభమవుతుంది. సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు పూర్తి గావించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము కార్యాచరణ రూపొందిస్తుంది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో విడుదల కానున్నందున పార్టీ శ్రేణులంతా ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దీంతో ఒక్కసారిగా గ్రామాల్లో తిరిగి పొలిటికల్ హీట్ పెరుగుతుంది. వివిధ రాజకీయ పక్షాల శ్రేణులు ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు.

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

## ప్రతి గడప నుండి విధిగా చెత్త సేకరణ జరగాలి

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

37,38 డివిజన్ లలో క్షేత్ర స్థాయి శానిటేషన్ తనిఖీలు



2వ పేజీలో...

## బోనాల పండగకు విస్తృత ఏర్పాటు చేయండి : నగర మేయర్ గుండు సుధారాణి



## కట కటాల పాలైన డాక్టర్ కుటుంబం...

2లో..

డాక్టర్ మృతికి కారకులు అరెస్ట్..

బుట్టబొమ్మ సైతం అరెస్ట్...



## ఎల్.ఐ.సీ కార్యాలయంలో ఆ డివో తీరు సపరేటు

- పనిచేస్తున్న ఉద్యోగులతో టెబుల్‌పై కూర్చొని బాతాకాని
- కొంతమంది ఉద్యోగస్థులు సమయపాలన పాటించడం లేదంటూ ఆరోపణలు - వారు ఆడిందే ఆట.. పాడిందే పాట



16వ పేజీలో...

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: మహబూబాబాద్ జీవిత బీమా సంస్థలో ఆ డివో తీరు సపరేటు. తాను తన వృత్తిని సక్రమంగా నిర్వహించకుండా కార్యాలయం లో పనిచేసే ఉద్యోగుల సమయాన్ని వృధా చేస్తూ వారి పనికి ఆటంకం కలిగించే విధంగా వ్యవహరించడంతో పలువురు విమర్శిస్తున్నారు. డివోకు ఏదైనా పని ఉంటే సదరు ఉద్యోగి ఎదురుగా కూర్చొని పని చేయించుకోవాలని గాని కుర్చి ఖాళీగా ఉన్నా ఉద్యోగుల టేబుల్‌పై దర్జాగా కాళ్ల ఊపుకుంటూ కూర్చొని వారి పనికి ఆటంకం కలిగిస్తున్నారని వచ్చిన పాలసీదారులు ఆరోపిస్తున్నారు.

# పంచాయతీకి సన్నద్ధం..!

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ఆరంభమవుతుంది. సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు పూర్తి గావించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము కార్యాచరణ రూపొందిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో విడుదల కానున్నందున పార్టీ శ్రేణులంతా ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దీంతో ఒక్కసారిగా గ్రామాల్లో తిరిగి పొలిటికల్ హీట్ పెరుగుతుంది. వివిధ రాజకీయ పక్షాల శ్రేణులు ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది డేటాను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఫిబ్రవరిలో తెలంగాణ పోల్ సాఫ్ట్ వేర్ లో ఇప్పటికే రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారుల ఇతర సిబ్బంది వివరాలు నమోదు అయ్యాయి. కానీ కొత్తగా నియామకాలు, బదిలీలు, పదోన్నతులు, పదవి విరమణలు జరగగా ఉద్యోగులు చేస్తున్న స్థలాలను మారారు. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం గతంలో నిర్ణయించిన సిబ్బంది జాబితాలను పరిశీలించాలని సూచించింది. ఇందుకు గాను నిర్ణీత నమూనాను రూపొందించింది. జిల్లా, రెవెన్యూ, డివిజన్, మండలం, గ్రామ పంచాయతీల సంఖ్య, వార్డుల సంఖ్య వారీగా అధికారులు, సిబ్బంది వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఈనెల 14న జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడంతో కసరత్తు ప్రారంభించారు. దీనిని బట్టి చూస్తే ఇక స్థానిక సంస్థల ఎన్నికలు జరగడం ఖాయమని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి ప్రకటన కూడా రాజకీయ పక్షాల్లో స్థానిక ఎన్నికల ఊపు తెచ్చింది. స్థానిక ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ఎస్ పార్టీల మధ్య ప్రధాన పోటీ ఉంటుంది. ఇక మేనిఫెస్టో లతో రాజకీయ పక్షాలు స్థానిక సమరంలోకి దూకేందుకు సిద్ధమవుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 248 గ్రామపంచాయతీలు 12 మండలాలు, ఒక మున్సిపాలిటీ ఉన్నాయి. ఇక వరుస ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాజకీయ పక్షాలు రెడీ అవుతున్నాయి. కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు సైతం ఎన్నికలు జరగనున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను విస్తృతంగా గ్రామాల్లో ప్రచారం చేసి మెజార్టీ సర్పంచులు, జడ్పీటిసిలు, ఎంపీటీసీ స్థానాలను గెలుచుకునేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్ళనున్నాయి. సంస్థగతంగా పార్టీని బలోపేతం చేశారు. స్థానిక సమరానికి సిద్ధం చేసేలా పార్టీ కమిటీలు నియమించారు. పలువురికి కార్పొరేషన్ పదవులు, ఎమ్మెల్సీ, మంత్రి పదవులు కూడా ఇచ్చారు. టి పి సి సి కార్యవర్గంలో కూడా ఎంతో మందికి చోటు కల్పించారు. రెట్టింపు ఉత్సా హంతో పనిచేసేలా కార్యకర్తలను కాంగ్రెస్ సమాయత్తం చేస్తుంది. సన్న బియ్యం పథకం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, 6 గ్యారంటీలైన గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకము, ఇందిరమ్మ గృహాలు తదితర పథకాలను విస్తృతంగా గ్రామాలలో ప్రచారం చేసి ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్ కదులుతుంది. ఇంటింటికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటుంది. స్వయం సహాయక సంఘాలకు కూడా రుణాలను అందించడంతో పాటు ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తుం డడంతో మహిళలంతా తమ పార్టీ వైపే ఉన్నారని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేస్తున్నారు. ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేసి సత్తా చాటేందుకు మెజార్టీ స్థానాలను గెలుచుకునేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది. కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం పథకము పేదలకు ఎంతగానో ఉపయోగ పడుతుంది. దీంతో ఈ పథకాలు తమకెంతో లబ్ధి చేకూరుస్తాయని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ప్రజల నుంచి వ్యతిరేకత లేకుండా అందుకు అనుగుణంగా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా 42శాతం బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించింది. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బిల్లు అమలు చేసేలా కాంగ్రెస్ చర్యలు చేపట్టింది. ఎట్టి పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేసి తీరుతామని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించటంతో బీసీ వర్గాలన్నీ కాంగ్రెస్ పక్షానే నిలుస్తున్నాయి. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న తమకు రాజకీయ పదవులు దక్కే అవకాశం కలిగిందని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సమరంలోకి దూకి సత్తా చాటేందుకు బీసీలు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేసేలా చర్యలు తీసుకోవడంతో తమకు కలిసొస్తుందని కాంగ్రెస్ భావిస్తుంది. కాగా బిజెపి మాత్రం స్థానిక ఎన్నికల్లో ఒంటరి పోరుకు సిద్ధమవుతుంది. స్థానిక ఎన్నికల్లో వార్డు సభ్యుడి నుంచి జడ్పీటిసి వరకు ఒంటరిగానే పోటీ చేసి ప్రజల మద్దతు గెలుస్తామని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు నారపు రాజు రామచంద్రరావు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు బిజెపి సమాయత్తమవుతుంది. ఇప్పటికే మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర కమిటీల ఎన్నిక పూర్తి చేశారు. సంస్థగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఇక స్థానిక ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి సత్తా చాటేలా బిజెపి ముందుకు సాగుతుంది. ఇందుకుగాను కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరిచి ఓట్లు వేయించుకునేలా కృషి చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కూడా ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వము రాష్ట్రానికి మంజూరు చేస్తున్న నిధులను కూడా ప్రజలకు వివరించనున్నారు. గ్రామాల్లో కూడా పార్టీ క్యాడర్ బలపడుతుంది. దీంతో ఒంటరిగానే పోటీ చేసి సత్తా చాటేలా బిజెపి కృషి చేస్తుంది. ఇక భారత రాష్ట్ర సమితి స్థానిక సమరానికి సిద్ధమవుతుంది. యువత విద్యార్థులకు చేరువ కావడమే లక్ష్యంగా కార్యక్రమాలను నిర్వహించేందుకు నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు భారత రాష్ట్ర సమితి అగ్రనేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిర్ణయించారు. పార్టీ కీలక నేతలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్న కేసీఆర్ పలు నిర్ణయాలను తీసుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి అనుసరిస్తున్న వ్యూహాలు ఎత్తుగడలను తిప్పికొట్టేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరించనున్నారు. పార్టీ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు కొత్త పందాలు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించేందుకు కేసీఆర్ నిర్ణయించారు. ఈనెల 21 తర్వాత తెలంగాణ భవన్లో విద్యార్థి విభాగం సమావేశాన్ని నిర్వహించి పార్టీ వారికి మరింత చేరువ అయ్యేలా స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు తగిన ప్రాధాన్యత కల్పించేలా విద్యార్థి విభాగం సమావేశంలో చర్చించనున్నారు. పార్టీకి కొత్త రక్తాన్ని ఎక్కించేందుకు స్థానిక సంస్థల ఎన్నికలను ఉపయోగించుకోవాల్సిన అవసరాన్ని కెసిఆర్ పార్టీ శ్రేణులకు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఆందోళనలు చేపడుతున్నారు. పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పక్కా ప్రణాళికతో ముందుకు సాగి కాంగ్రెస్, బిజెపిలను ఓడించేందుకు పార్టీ శ్రేణులు ఇప్పటినుంచే సిద్ధం కావాలని కెసిఆర్ పిలుపునిచ్చారు. అంతేకా కుండా కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను కూడా గ్రామాల్లో విస్తృతంగా ప్రచా రం చేసి ప్రజలకు తెలియపరచనున్నారు. ఇక వామపక్షాలైన సిపిఎం, సిపిఐ లు స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సి న పందాను స్పష్టం చేయలేదు. చర్చలు పలిస్తే కాంగ్రెస్తో వామపక్షాలు పనిచేసే అవకాశం ఉంది. లేని పక్షంలో వామపక్షాలు కూడా పార్టీ బలంగా ఉన్నచోట ఒంటరి పోరు చేయక తప్పదు. గ్రామాల్లో ఇక పొలిటికల్ హీట్ పెరుగుతుంది. రాజకీయ పక్షాలు స్థానిక సమరానికి రెడీ అవుతున్నాయి.



## బోనాల పండగకు విస్తృత ఏర్పాటు చేయండి

నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త నగరవ్యాప్తంగా జరగనున్న శ్రావణ మాస పోచమ్మ బోనాల పండుగకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్, విభాగ ఆధికారులతో త్వరలో జరుగనున్న శ్రావణ మాస పోచమ్మ బోనాల నేపద్యం లో చేయాల్సి న ఏర్పాట్ల పై జరిగిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ శ్రావణ మాసంలో పోచమ్మ బోనాల నేపథ్యంలో అమ్మ వారిని దర్శించుకునెందుకుప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నగరంలోని అన్ని ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్ల తో పాటు అంతర్గత రహదారులకు డస్టింగ్ వేయాలన్నారు. ఈ సందర్భంగా మేయర్బల్దియాలోని 66 డివిజన్లలో పలు పథకాల క్రింద కొనసాగుతున్న అభివృద్ధి పనులపై డివిజన్లవారిగా. ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించి సకాలంలో పూర్తి చేయాలని, టెండర్ ప్రక్రియలోబన్న పనులను త్వరగా మొదలుపెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎస్ ఈ మహేందర్, ఈ ఈ లు శ్రీనివాస్, రవికుమార్, సంతోష్ బాబు, మాధవి లత తో పాటు డిఈలు ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడప నుండి విధిగా చెత్త సేకరణ జరగాలి

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

**37,38 డివిజన్ లలో క్షేత్ర స్థాయి శానిటేషన్ తనిఖీలు....**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

ప్రతి గడప నుండి విధిగా చెత్త సేకరణ జరగాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళ వారం నగర పరిధి లోని 37,38 డివిజన్ ఖిలా వరంగల్ ప్రాంతంలో కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శించి సానిటేషన్ నిర్వహణ తీరును పరిశీలించి నిర్వహణ విధానాన్ని అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తను వేరుగా సేకరించాలని ప్రతి డివిజన్ లో ఇద్దరు జవాన్ లు మాత్రమే విధులు నిర్వహించాలని ఆయా డివిజన్లలో పారిశుద్ధ్య సిబ్బంది ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో జవాన్లకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సిబ్బంది హాజరు నిర్వహణ పారదర్శకం గా కొనసాగాలని నిర్దేశించిన ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల లక్ష్యాలను జవాన్ లు చేరుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ పాల్గొన్నారు.

## కట కటాల పాలైన డాక్టర్ కుటుంబం...

**డాక్టర్ మృతికి కారకులు అరెస్ట్..బుట్టబొమ్మ సైతం అరెస్ట్...**

**హన్మకొండ బ్యూరో.ప్రభాత వార్త :** హన్మకొండ లో డాక్టర్ ఆత్మ హత్య నగరం అంతారెండు రోజులుగా హాట్ టాపిక్ అయ్యింది. చివరకు కారకుకులు అందరు, చివరకు బుట్ట బొమ్మ సైతం కట కటా ల పాలు అయ్యారు.డాక్టర్ ఆత్మ హత్య కు కారకులైన వారు1) అల్లాడి సృజన్, తండ్రి మధుసూదన్, వయస్సు: 38 సం.లు, కులం: మున్నూరుకాపు, వృత్తి: కార్డియాలజిస్ట్

2) అల్లాడి మధుసూదన్ తండ్రి నర్సయ్య, వయస్సు: 66 సం.లు, కులం: మున్నూరుకాపు, వృత్తి: రిటైర్డ్ ఉద్యోగి

3) అల్లాడి పుణ్యవతి తండ్రి మధుసూదన్, వయస్సు: 55 సం.లు, కులం: మున్నూరుకాపు, వృత్తి: గృహిణి

2714147/తి/28, కాకతీయ వింటేజ్, హసన్పర్తి గ్రామము మండలం

4) బానోత్ శృతి తండ్రి . రాజు, వయస్సు: 24 సం.లు, కులం: లంబాడ, వృత్తి: యాక్టర్ (ఇన్ స్టాగ్రాం ప్రమోటర్)

రెవెన్యు కాలని, హనుమకొండ అల్లాడి సృజన్ మెడికవర్, ఆసుపత్రి హనుమకొండలో మరియు ఏం జి ఏం ఆసుపత్రి, వరంగల్ లో కార్డియాలజి విభాగంలో పని చేయుచున్నాడు. 2017 లో ప్రత్యుషను అల్లాడి సృజన్ వివాహం చేసుకున్నాడు. ఆ సమయంలో 30 లక్షల రూపాయలు, బంగారం, కారు మొదలగు వాటిని సృజన్ మరియు అతని తల్లి దండ్రులు తేసుకున్నారు. వారికి ఇద్దరు కూతుర్లు పెద్ద కూతురు వయస్సు: 7 సం.లు, చిన్న కూతురు వయస్సు: 7 నెలలు కలరు. సుమారు ఒక సంవత్స రం నుండి మెడికవర్, ఆసుపత్రి వారు పబ్లిసిటి గురించి ఆసుపత్రిలో పనిచేయు స్పెషలైజేషన్ కలిగిన డాక్టర్లను ఇంటర్వ్యూ చేసి ఇన్ స్టాగ్రాంలో ఎక్కువ మంది ఫాలోవర్ అయిన బానోత్ శృతి అనునామెను ఆసుపత్రికి పిలిపించి, ఆమె చేత అల్లాడి సృజన్ ఇంటర్వ్యూ చేయించినప్పటినుండి ఆమెతో తనకు పరిచయమై, ఆమెతో సన్నిహితంగా ఉంటూ తరుచు ఫోన్ లో మాట్లాడం, ఆమె తన ఇన్ స్టా అకౌంట్ బుట్టబొమ్మ17లో రీల్స్ చేస్తూ పెట్టగా వాటిని ఫాలో అయి, ఆ తరువాత వారిద్దరూ వాట్స్యాప్ ద్వారా చాటింగ్ చేసుకుంటూ చనువుగా ఉండేవారు. కొద్ది నెలల క్రితం ఇట్టి విషయం అల్లాడి సృజన్ భార్య ప్రత్యుషకు తెలిసి సృజన్ ను మరియు శృతిని హెచ్చరించినది, ఇట్టి విషయంలో సృజన్ అతని భార్య ప్రత్యుష మధ్య గొడవలు జరిగేవి, దీనికి తోడు సృజన్ తల్లిదండ్రులు అతనికి అండగా ఉండి ప్రత్యుష పై కోపం చేసేవారు. తేదీ: 12072025 రోజు సృజన్ తల్లిదండ్రులు వారి ఇద్దరు కూతుర్లను తీసుకుని భద్రాచలం లో గల బందువుల ఇండ్ల వద్దకు వెళ్ళినారు, తేదీ: 13 072025 రోజు ఉదయం కాలని వాళ్ళు బొగత జలపాతానికి వెళ్లి సాయంత్రం 4 గంటల సమయమున ఇంటికి వచ్చినారు, తరువాత శృతి విషయంలో వారిద్దరి మద్య వాగ్వివాదం జరుగగా, ప్రత్యుష కోపంతో పైన గల బెడ్ ర్రూం కు వెళ్లి డోర్ వేసుకుంది, సృజన్ క్రింద హాలులో టీ వి చూస్తూ కూర్చున్నాడు, తరువాత అరగంట అయిన ప్రత్యుష నుండి రెస్పాన్స్ లేకపోయేసరికి సృజన్ పైకి వెళ్లి చూడగా, ఆమె బెడ్ రూమ్ తలుపులు పెట్టుకుని ఉన్నది చూసి, దగ్గరకు వెళ్లి పిలిచినా పలుకక పోయేసరికి, చిన్న హోల్ చేసి లోపల ప్రత్యుష సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకున్నది వెంటనే వారి ఇంటి ప్రక్కన గల వారి సహాయంతో డోర్ ను పగుల గొట్టి ప్రత్యుషను ఉరి నుండి విడిపించి వెంటనే కారులో ఆరెపెల్లి లోని ప్రవేట్ ఆసుపత్రికి తీసుకుని వెల్లగా అప్పటికే మరణించినది.

## హన్మకొండ లో ఏసీబీ సోదాలు...

హనుమకొండ బ్యూరో. ప్రభాతవార్త.

నీటి పారుదల శాఖ మాజీ ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఈ యన్ సి ) మురళిదర్ రావు ను ఏసీబీ అధికారులు మంగళవారం అరెస్టు చేశారు. తన పదవి కాలంలో ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించాడనే పక్కా సమాచారంతో ఏసిపి అధికారులు రాష్ట్రంలో వేర్వేరు ప్రదేశాల్లో మొత్తం 11 ప్రాంతాల్లో మురళీధర్ రావు అక్రమ ఆస్తుల సంబంధించిన తనిఖీలు జరపగా అనుమకొండ జిల్లా కేంద్రానికి న్యూసాయంపేట ప్రాంతంలో సహస్ర ఇన్ఫ్ర కార్యాలయంలో హనుమకొండ ఏసీబీ తనిఖీలు నిర్వహించారు హనుమకొండ లోని న్యూ శాంపేట లో మూడు ఎకరాలలో మురళీధర్ రావు కొడుకు అభిషేక్ తన మిత్రులతో కలిసి నిర్మిస్తున్న అపార్ట్మెంట్ కార్యాలయంలో మంగళవారం రాత్రి వరంగల్ ఏసిపి అధికారులు సోదాలు నిర్వహించారు. డీఎస్పీ సాంబయ్య సిఐ సట్ల రాజు మరియు సిబ్బంది ఏసీబీ దాడులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ అధ్యక్షుడిగా బాల్నె, అధికార ప్రతినిధిగా కంది

చెన్నారావుపేట, జూలై 15, ప్రభాతవార్త

బిఆర్ఎస్ చెన్నారావుపేట మండల అధ్యక్షుడిగా మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన బాల్నె వెంకన్న, మండల అధికార ప్రతినిధిగా చెన్నారావుపేట గ్రామానికి చెందిన కంది కృష్ణచైతన్యరెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్‌కుమార్, అమ్మరాజేష్, ప్రధాన కార్యదర్శులుగా భూక్య రవీందర్‌నాయక్, మాదారపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కుసుమ నరేందర్, చెరుకుపల్లి విజేందర్‌రెడ్డి, బానోతు గణేష్, నమిండ్ల సురేష్‌లు ఎన్నిక కాగా కార్యదర్శిగా సాదు నర్సింగరావు, ప్రచార కార్యదర్శిగా భూక్య కిషన్, సహాయ కార్యదర్శిగా బాణాపురం రాజులు ఎన్నికయ్యారు. వీరందరికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇందుకు సంబంధించిన నియామకపు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా నూతన మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న మాట్లాడుతూ తనపై నమ్మకంతో మరోసారి మండల అధ్యక్షుడిగా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేసి సహకరించిన మాజీ ఎమ్మెల్యే, మండల స్థాయి గ్రామస్థాయి, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల అధికార ప్రతినిధిగా బాధ్యలు తీసుకోవడం పట్ల కంది కృష్ణచైతన్యరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరి సహకారం సమన్వయంతో పార్టీ అభివృద్ధి పాటుపడుతామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.








## ఏకలవ్య సంఘం బాధ్యుల పరామర్శ

చెన్నారావుపేట, జూలై 15, ప్రభాతవార్త



మండలంలోని జల్లి గ్రామంలో బాధిత కుటుంబాన్ని ఏకలవ్య సంఘం బాధ్యులు పరామర్శించారు. గ్రామానికి చెందిన పాలకుర్తి యాకయ్య(96) అనే వృద్ధుడు మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు ఏకలవ్య సంఘం నియోజకవర్గ బాధ్యులు గ్రామానికి చేరుకొని యాకయ్య మృతిపట్ల విచారం వ్యక్తం చేసి ఆయన మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే దహన సంస్కారాల నిమిత్తం వారి కుటుంబానికి ఆరువేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘం మండల అధ్యక్షుడు, నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షుడు పులుచేరు జంపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపూరి శ్రీనివాస్, పాలకుర్తి ప్రభాకర్, పల్లకొండ తిరుపతి, పులుచేరు వెంకటేష్, పులుచేరు సమ్మయ్య, దుగ్యాల సమ్మయ్య, పులుచేరు రాజేందర్, పల్లకొండ సారయ్య, రాయపూరి పెద్ద సమ్మయ్య, పల్లకొండ కార్తిక్, పల్లకొండ మల్లయ్య తదితరులు ఉన్నారు.

## ఆయిల్ ఫామ్ తోటల సాగుతో అధిక దిగుబడులు

దుగ్గొండి, జూలై 15, ప్రభాతవార్త



రైతులు ఆయిల్‌ఫామ్ తోటలు సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో మాగంటి కిరణ్మయి ఆయిల్‌ఫామ్‌తోటల గెలల కోత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్‌తోటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు. నీటి యజమాన్యం ఎరువుల గురించి అవగాహన కల్పించారు. మొదటి సారిగా గెలకోత ఎలా చేపట్టాలో తెలిపారు. ఆయిల్‌ఫామ్ తోటలకు గల సబ్సిడీ వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, వరుణ్, జీఎం సతీష్, నారాయణ, రైతులు, డా.బాలమోహన్, బాబురావు, సంపత్‌రావు, రమేష్, జయపాల్‌రెడ్డి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి

దుగ్గొండి, జూలై 15, ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సమస్యల కోసం పిఆర్‌టియు ఎప్పుడు ముందుంటుందని పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెడ్డి మహేందర్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో మంగళవారం పక్షోత్సవాల సందర్భంగా సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ పింగిలి జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ప్రమోషన్స్, బదిలీలు ఇప్పిస్తామన్నారు. హెల్త్‌కార్డులు అందేవిధంగా చేస్తామన్నారు. పెండింగ్ బిల్లులు ఇప్పించడం జరుగుతుందన్నారు. పిఆర్‌టియు సంఘాన్ని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్‌ను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు పోలోజు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి వీరన్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రఘు, జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్, జిల్లా కార్యదర్శి రఘుపతి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎస్‌కె.అహ్మద్‌పాషా, మండల కార్యదర్శి భానుమూర్తి, హెచ్ఎంలు ఎలుగొండ రామస్వామి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు సతీష్, సుశీల, అభినయ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ సహకారిన్ని తనిఖీ చేసిన అధికారి

దుగ్గొండి, జూలై 15, ప్రభాతవార్త



మండలంలోని మందపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని జిల్లా వ్యవసాయ అధికారి జి.అనురాధ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందు రైతులకు యూరియా పంపిణీ చేసిన కార్డులను పరిశీలించారు. అనంతరం రైతులకు ఎరువుల విక్రయ కార్డు పంపిణీని తనిఖీ చేశారు, యూరియా అవసరం మేరకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. అనంతరం రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాధవి, సొసైటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈవో విజయ్‌నాయక్, రాజు, రైతులు వెంకన్న, ఓదేలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి రాకుండా జాగ్రత్తలు పాటించాలి

దుగ్గొండి, జూలై 15, ప్రభాతవార్త

క్షయవ్యాధి రాకుండా జాగ్రత్తలు పాటించాలని పల్లె దావఖాన వైద్యాధికారి పృథ్వీరాజ్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో సోమవారం టీబీ, ముక్తిభారత్ అభియాన్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తపూత బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి తీంపరుల గాలిద్వారా సోకుతుందన్నారు. తుమ్మినప్పుడు తగ్గినప్పుడు సోకుతుందన్నారు. తెమడలో రక్తం పడటం జరుగుతుందన్నారు. ఎడతెరిపి లేకుండా జ్వరం రావడం వల్ల టీబీ లక్షణాలు అన్నారు. అనంతరం పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, టీబీ సూపర్‌వైజర్ శ్రీధర్, ఏఎన్ఎం బుజ్జమ్మ, హెల్త్ అసిస్టెంట్ వాణిక్య, ఆశా కార్యకర్తలు, శారద, విజయ తదితరులు పాల్గొన్నారు.



## బహుమతి పొందిన విద్యార్థినికి అభినందన

చెన్నారావుపేట, జూలై 15, ప్రభాతవార్త



జిల్లా స్థాయిలో బహుమతి పొందిన విద్యార్థినికి మండలంలోని ఉప్పరపల్లి పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని చిలపాక ద్రాక్షయని జిల్లా స్థాయి కామిక్ రైటింగ్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటుకుంది. జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి కావడం పట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేసి విద్యార్థిని అభినందించారు. అలాగే గౌడ్ ఉపాధ్యాయులు గజవెల్లి సుందర్‌ను సైతం వారు ప్రశంసించి రానున్న రోజుల్లో ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయ, ఉపాధ్యాయులు శశిధర్ బాలాజీరావు తదితరులు పాల్గొన్నారు.

## జీవకోటికి ప్రాణాదారం చెట్లు

-డా.ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి

నర్సంపేట, జూలై 15, ప్రభాతవార్త



ఈ భూమిపై సమస్త జీవకోటికి ప్రాణాదారం చెట్లు అని బాలాజీ విద్యా సంస్థల అధినేత డా.ఏ.రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు. పట్టణంలోని బాలాజి ఇంటిగ్రేటెడ్, అక్షరలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్, ట్రెజరర్ డా.వనజ, పాఠశాల హెచ్ఎం జ్యోతిల సమక్షంలో మొక్కలను నాటిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు పాటుపడాలని, వాతావరణ కాలుష్యాన్ని నివారించాలంటే మొక్కలను పెంచి వృక్షాలుగా మార్చే మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని భావితరాలకు మంచి ప్రకృతిని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

# కార్మిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## డైరెక్టర్ కు వివరించిన ఐఎన్‌టియుసి ప్రతినిధుల బృందం

భూపాలపల్లి, జూలై 15, ప్రభాతవార్త

ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నేతృత్వంలో ప్రతినిధి బృందం సింగరేణి డైరెక్టర్ (పర్సనల్ !! అడ్మినిస్ట్రేషన్) శ్గౌతమ్ పోట్రు ని కొత్తగూడెం కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక ప్రధాన సమస్యలపై చర్చ జరగ్గా, వాటి తక్షణ పరిష్కారాన్ని కోరారు.కార్మికుల పేర్ల మార్పుపై అనేక సంవత్సరాలుగా సమస్యలు నెలకొనడాన్ని గుర్తుచేస్తూ, తక్షణమే సర్క్యులర్ జారీ చేసి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.హయ్యర్ సెంటర్‌కు రిఫర్ అయిన కార్మికులకు కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం వల్ల జీతాలు నిలిపివేయబడి కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ బోర్డులను రెగ్యులర్‌గా నిర్వహించాలని కోరారు.ఉద్యోగం నుండి తొలగించబడిన మైనింగ్ సిబ్బందికి



ఒకవేళ వన్ టైమ్ రీఎంప్లాయిమెంట్ అవకాశం కల్పించాలని అభ్యర్థించారు.ప్రస్తుతం ఇతర శాఖల నుండి సెండ్ పీసీని నైని బ్లాక్‌కు పంపే ప్రక్రియను నిలిపివేసి, నైని బ్లాక్ కోసం ప్రత్యేకంగా రిక్రూట్మెంట్ చేపట్టాలని సూచించారు. దాదాపు 3,700 మందికి పైగా ఉద్యోగుల కేసులు న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉండటంతో, ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా వీటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏరియా ఆసుపత్రులన్నింటిలో మందుల కొరత తలెత్తిన నేపథ్యంలో, తగిన ఔషధాలను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఫిట్ ఫర్ సేమ్ డ్యూటీ"గా ప్రకటించబడి, రిటైర్మెంట్‌కు రెండేళ్లలోపు ఉన్న కార్మికులకు వన్ టైమ్ సెటిల్మెంట్ కింద మరో అవకాశాన్ని కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న సర్వే ఆఫీసర్ పోస్టుల భర్తీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. డైరెక్టర్ గౌతమ్ పోట్రు మాట్లాడుతూకార్మికుల సమస్యల పట్ల డైరెక్టర్ గౌతమ్ పోట్రు సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ప్రతి అంశాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహారెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, జెట్టి శంకర్ రావు, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ జీవితం కి ఆధారమైన భీమా

### భూపాలపల్లి బ్రాంచ్ మేనేజర్ నల్లపురి హరికృష్ణ

కాటారం, జూలై 15, ప్రభాతవార్త




ప్రతి ఒక్కరికి కనీసం అవసరాలు అయినా కూడు, గూడు, గుడ్డతో పాటు జీవిత భీమా కూడా తప్పనిసరి అని ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్సు భూపాలపల్లి బ్రాంచ్ మేనేజర్ ఎన్ హరికృష్ణ తెలిపారు. ఇటీవల ఆకస్మాత్తుగా కాటారం మండల కేంద్రంకి చెందిన ఎస్ కే సబ్దార్ అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. సబ్దార్ 50000 రూపాయల ప్రీమియంతో ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్సు లో స్మార్ట్ స్కాలర్ పాలసీ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సబ్దార్ ఆకస్మికంగా మృతి చెందడంతో వారి భార్య సోనికి 500000( 5 లక్షల) రూపాయల జీవిత భీమా మొత్తాన్ని అందచేశారు. అంతే కాకుండా పాలసీ కొనసాగుతుందని సబ్దరు చెల్లించవలసిన మిగిలిన 4 వాయిదాలు కూడా తమ కంపెనీ చెల్లించి మెచ్యూరిటీ మొత్తం చివరికి ఇవ్వడం జరుగుతుందని మేనేజర్ హరికృష్ణ తెలిపారు. ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్సు లో చిల్డ్రన్ పాలసీలతో పాటు ఇన్వెస్ట్మెంట్ ప్లాన్స్, పెన్షన్, టర్మ్ ప్లాన్స్, ట్రెడిషనల్ ప్లాన్స్ కూడా అందుబాటులో ఉన్నాయని, దీనిని ప్రతి ఒక్కరు తమ అవసరాల మేరకు జీవిత భీమా పాలసీలను ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్సు ద్వారా పొందవలసిందిగా వారు కోరారు. ఈ సందర్భంగా లైఫ్ మిత్ర గురువారెడ్డి మాట్లాడుతూ..సబ్దార్ తనకేంతో ఆప్తుడు అని వారి మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని వారి కుటుంబానికి భీమా సౌకర్యంతో ఆర్థిక భద్రత కల్పించినందుకు సంతోషిస్తున్నానని పేర్కొన్నారు. కార్యక్రమం లో డెవలప్మెంట్ మేనేజర్స్ మాసు రమేష్, డోలి రామక్రిష్ణ, మల్లారపు మొండయ్య, కస్తూరి సాయికృష్ణ, బ్రాంచ్ లైఫ్ మిత్రలు గురువారెడ్డి, దేశిని శంకర్, బొడ్డు రాజబాబు, సుంకరి కుమార్, పబ్బ నాగరాజు, గోక విష్ణు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ ఆకస్మిత తనిఖీ

మహాముత్తారం, జులై 15, ప్రభాతవార్త

మహాముత్తారం మండలకేంద్రంలో ఉన్నటువంటి అత్యవసర సేవల108 అంబులెన్స్ ని ఉమ్మడి వరంగల్ జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ నసిరుద్దీన్, భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో ఉన్నటువంటి రికార్డ్స్ ని, మెడికల్ స్టాక్ వెహికల్ కండిషన్ ను చెక్ చేసి అత్యవసర సేవల కొరకు మెడిసిన్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అదేవిధంగా వర్షాకాలంలో వచ్చేటువంటి సీజనల్ వ్యాధులకు ఎలా ట్రీట్మెంట్ ఇవ్వాలో సిబ్బందికి సూచన చేయడం జరిగింది. అదేవిధంగా అత్యవసర సేవలో ఎటువంటి డివిషన్ లేకుండా కాల్ రాగానే తొందరగా బయలుదేరి వారిని దగ్గరలో ఉన్న హాస్పిటల్ కి తొందరగా చేర్చాలని సూచించారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు ధరి చేరవు

### అంకుషాపూర్ లో ఉచిత వైద్య ఆరోగ్య శిభిరం

కాటారం, జూలై 15, ప్రభాతవార్త



కాటారం మండలంలోని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల సబ్ సెంటర్ బయ్యారం పరిధిలో అంకుషాపూర్ గ్రామంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం మోనిక ఆదేశాల మేరకు వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్యం పట్ల పూర్తిగా అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే వ్యాధులు ధరి చేరవని, ఇంటి చుట్టూ, గ్రామంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉన్నప్పుడు మురికి గుంటలుగా ఏర్పడతాయని, అందులో దోమలు పుట్టి పెరుగుతాయన్నారు. దోమలు పుట్టడం వలన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, టైఫాయిడ్, కలరా లాంటి వ్యాధులు వస్తాయన్నారు. మలేరియా జ్వరము రావడానికి మురికిగుంటలో నిల్వ ఉన్న నీటిలో ఆడ అనాఫిలిస్ దోమలు ద్వారా వస్తుందన్నారు. ఇంటి లోపల పాత టైర్లు, కొబ్బరి బోండాలు, వాడి పడేసిన పాత సామాన్లు, రోలులో నీరు నిల్వ ఉన్నచోట లేడీస్ ఈజిప్ట్ అనే దోమ ద్వారా డెంగు జ్వరం వస్తుందన్నారు. క్యూలెక్స్ దోమ ద్వారా బోదకాలు వస్తుందన్నారు. కలుషిత నీరు త్రాగడం వల్ల కలరా లాంటి వ్యాధులు వస్తాయన్నారు. కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత తప్పకుండా పాటించాలన్నారు. ప్రతి శుక్రవారం, మంగళవారం అందరూ డ్రైడే తప్పనిసరిగా పాటించాలన్నారు. దోమతెరలు వాడాలని, జెట్ కాయల్స్ బిల్లలు వాడాలి, వర్షాకాలంలో ఎప్పటికప్పుడు వేడి వేడిగా వండిన ఆహార పదార్థాలను భుజించాలన్నారు. త్రాగే నీటిని వేడి చేసి కాచిన పిదప చల్లార్చి తర్వాత వడబోసుకొని త్రాగాలి అని అవగాహన కల్పించి, గ్రామంలో డ్రైడేను నిర్వహించి, ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించారు. జ్వరము అని తెలియగానే ఆరోగ్య కార్యకర్తను గాని, ఆశా కార్యకర్తలు గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గాని వెంటనే సంప్రదించాలన్నారు. జ్వరాలకు సంబంధించిన అన్ని రక్త పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిగా ఉచితంగా చేయబడుతాయన్నారు. కావున ప్రజలు ఇట్టి సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. వైద్య శిబిర నిర్వహణలో బయ్యారం సబ్ సెంటర్ ఎంఎల్ హెచ్ పి డాక్టర్ ప్రియాంక, డిస్టిక్ ఎకాడమిక్ టీం సభ్యులు హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, తేజావత్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్లు లక్ష్మీ ృ, కుమ్మరి రజిత, ఆశా కార్యకర్త లక్ష్మి ృ, గ్రామ ప్రజలు

## సుస్థిర వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

దుగ్గొండి, జులై 15, ప్రభాతవార్త



రైతులు సుస్థిర వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని ఏడిఏ దామోదర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం రైతు వేదికలో రైతు నేస్తంపై వీడియో కాన్ఫరెన్స్‌తో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు రిజిస్ట్రేషన్ చేయించుకునే రైతులకు అమలుకు అనుసందానంగా ఉంటుందన్నారు. రైతులు పంటలో యూరియా తక్కువ వాడాలన్నారు. వ్యవసాయం సాగు చేసే ముందు భూసార పరీక్షలు చేసుకోవాలన్నారు. నాన్వ యూరియా వాడితే చెట్లపైన పడి మొక్క ఎదుగుదల ఉంటుందన్నారు. రైతులు ఎకరానికి 96 కేజీల యూరియా వాడాలన్నారు. విత్తనాలు విత్తేముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మైలైన పంటలు వస్తాయన్నారు. రైతులు యూరియా కోసం ఎవరు అధైర్యపడవద్దన్నారు. అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మాధవి, ఏఈవోలు హనుమంతు, వైజయంతి, విజయ్‌కుమార్, సీఈవో బిక్షపతి, రైతులు, చల్ల నర్సింహారెడ్డి, నల్ల వెంకటయ్య, రైతులు ఒదేలు, సుగుణ, శ్యామ్‌సుందర్, శేఖర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

దుగ్గొండి, జులై 15, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని గుడ్డేల్గులపల్లి గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్వగ్రామంలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు సైనికుడిలా పాటుపడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, కోశాధికారి జంగిలి రవి, నాయకులు నగేష్, రవి, రామన్న, సునీల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

రాయపర్తి (ప్రభాతవార్త) జూలై 15

నేడు రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో రాయపర్తి పట్టణానికి చెందిన 62 మంది అర్హులైన లబ్దిదారులకు అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి. ఏండ్లనాటి సొంతింటి కల నెరవేరుతున్న శుభ సందర్భంగా పట్టాలు అందుకున్న లబ్దిదారులందరూ హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అందరికీ మేలు జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ అర్హులైన నిజమైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని తెలిపారు, ఇప్పటివరకు నియోజకవర్గంలో 3200 ఇండ్లు మంజూరు చేసామని, రానున్నారు రోజులలో అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందిస్తామని అన్నారు,అభివృద్ధి సంక్షేమ పథకాలను నియోజకవర్గ ప్రజలందరికీ అందించడానికి కృషి చేస్తానన్ని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న



పథకాలు దేశానికే ఆదర్శనీయమని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణిస్తుంది అని తెలిపారు,ఇప్పటికే ప్రభుత్వం అమలు చేసిన మహాలక్ష్మి, గృహజ్యోతి,ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్ పథకాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని, ప్రజలందరూ ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు,స్థానిక ఎన్నికల్లోను కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు,పార్టీ కార్యకర్తలందరూ సమన్వయంతో స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంట బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, అధికారులు, లబ్దిదారులు, పట్టణ నాయకులు, స్థానిక ప్రజలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హలో బిసి చలో హైదరాబాద్

శాయంపేట, జూలై 15,(ప్రభాతవార్త)

హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరుగుతున్న బీసీల మహా ధర్నాకు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు మద్దతుగా నిలిచారు.ఈ మేరకు మంగళవారం మండల బీసీ నాయకులు పోడిశెట్టి గణేష్,నిమ్మల మహేందర్, గుర్రం రవీందర్,బగ్గి రమేష్ ఆధ్వర్యంలో బిసి నాయకులు మహాధర్నాకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ ఎన్నికల సమయంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీల ఓట్లను దండుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కానీ నేడు బీసీల రిజర్వేషన్లు అమలు చేయకుండా బీసీలను మోసం చేసిందని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో బీసీలను రాజకీయంగా,ఆర్థికంగా మోసం చేసిందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బీసీలు నమ్మవద్దని తెలియజేశారు.బీసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీరును ఎండ గెట్టేందుకు బీసీలందరూ ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకులు కొత్తగట్టు సాయి,బేరుగు తరుణ్ గోపి, వల్లెబోయిన సారయ్య,అడప ప్రభాకర్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డు ద్వారా అర్జీ

జూలై 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:పిడిఎస్యు హనంకొండ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని విద్యార్థులతో కలిసి ఉత్తరాలు వ్రాయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధి ప్రధాన ఎజెండాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఇచ్చిన హామీలను మర్చిపోయింది అన్నారు. దాదాపు రాష్ట్రంలో 8,000 కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు పెండింగ్ లోనే ఉన్నాయని అన్నారు. స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు విడుదల చేయని కారణంగా డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించడానికి డబ్బులు ఉన్నాయి, కానీ విద్యార్థులకు



రియంబర్స్మెంట్ ఇవ్వడానికి డబ్బులు లేవని విమర్శించారు. విద్యారంగం నిర్లక్ష్యం చేస్తే కెసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా పడుతుందన్నారు తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీయంబర్స్మెంట్లను విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ, రంజిత్ కుమార్, జిల్లా నాయకులు ముషరాఫ్, విజయ్, దీక్షిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



### బీసీ బాలికల హాస్టల్ కు వాటర్ ఫిల్టర్ బహుకరణ.

శాయంపేట, జూలై 15,(ప్రభాతవార్త)శాయంపేటకు చెందిన " శ్రీ.శే " బాసని శంకరయ్య జ్ఞాపకార్థంగా మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల (బాలికల) హాస్టల్ కు ఆయన కుమారులు వినయ్ భూషణ్ శైలేష్ కుమార్ లు వాటర్ ఫిల్టర్ ను బహూకరించారు. ఈ మేరకు మంగళవారం శంకరయ్య సోదరుడు బాసని సుబ్రహ్మణ్యం హాస్టల్ కు వెళ్లి 25 వేలు విలువ గల వాటర్ ఫిల్టర్ ను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుష్మాకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకరయ్య జ్ఞాపకార్థంగా హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందించటంతో చాలా సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. దీంతో హాస్టల్ బాలికలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



## నాగరాజు కుంటుంబానికి అండగా బొమ్మకంటి వారియర్స్

.శాయంపేట, జూలై 15,(ప్రభాతవార్త

)శాయంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో సీనియర్ క్లర్క్ గా పనిచేస్తున్న బొమ్మకంటి నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో మంగళవారం నాగరాజు స్వగ్రామం గట్లకానిపర్తిలో తొమ్మిదో దినం కాగా బొమ్మకంటి వారియర్స్ అందరు కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం మృతుని భార్య,ఆరేళ్ల కూతురు కు " ఎనిమిది వేల నాలుగు వందలు " ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో గట్లకానిపర్తి బొమ్మకంటి వారియర్స్ అందరు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రత్యూష కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

హసన్ పర్తి, జూలై 15, ప్రభాతవార్త.



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హసన్ పర్తి ప్రాంతానికి చెందిన డాక్టర్ ప్రత్యూష తన నివాసంలో ఆత్మహత్య చేసుకుని మరణించిన విషయం తెలుసుకొని మంగళవారం డాక్టర్ ప్రత్యూష నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ కేఆర్ దిలీప్ రాజ్.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు డాక్టర్ ప్రత్యూష ఉరి వేసుకోవడానికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని తప్పు చేసిన వారి శిక్షి ఒచే వరకు చట్టరీత్యా అన్ని విధాలుగా నా సహాయ సహకారాలు అందిస్తానని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చి మనోధైర్యం కల్పించారు..ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కనపర్తి కిరణ్ , పెద్దమ్మ నరసింహా రాములు , పుల్లా రవీందర్ , అరెల్లి వెంకటస్వామి , పోతరాజు ప్రభాకర్ , మేకల ఆనంద్ , పెద్దమ్మ సురేష్ , యూత్ లీడర్ సురేష్ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్గి ఉండాలి

## హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్

జూలై 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:మంగళవారం రెడ్డి కాలనీలోని సమ్మక్క డబ్బాల దగ్గర కమ్యూనిటీ పోలీసు లో భాగంగా ప్రజలకి సీసీటీవీ కెమెరాలు, సైబర్ క్రైమ్ దొంగతనాలు, చైన్ స్నాచింగ్ మీద హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ అవగాహన ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ మహిళలు ఒంటరిగా రోడ్డుమీద నడిచేటప్పుడు గాని, మహిళ వ్యాపారస్తులు ఎవరైనా అపరిచిత వ్యక్తులు అడ్రస్ అడిగేటప్పుడు కానీ, షాప్ కి వచ్చి వస్తువులు కొంటున్నట్టు నమ్మించి గొలుసు దొంగతనాలు చేస్తున్నారు. కావున అప్రమత్తంగా ఉండాలని, కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల చాలా నేరాలను కట్టడి చేయవచ్చని తెలిపినారు. అలాగే సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులు



వాట్సాప్ లలో పార్ట్ టైం జాబ్ అని పంపే లింకులు బ్యాంక్ ఓటీపి లపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

.శాయంపేట, జూలై 15,(ప్రభాతవార్త)

శాయంపేట మండల కేంద్రానికి చెందిన నాలికె భిక్షపతి తండ్రి నాలికె నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.ఈ మేరకు మంగళవారం ఆయనతో పదవ తరగతి చదువుకున్న (1999 2000) బ్యాచ్ స్నేహితులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం నర్సయ్య అనారోగ్య కారణాలతో మరణించడం వల్ల ఖర్చుల నిమిత్తం " పదకొండు వేలు " ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కందగట్ల సంతోష్,మార్త సుమన్, బాసని రవి,పల్లెబోయిన రాజేందర్,మాదారపు సూర్యప్రకాష్, ఎండి అంకుశావలి,బాసని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిసిఎల్ఏ.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ తెలిపారు. మంగళవారం సిసిఎల్ఏ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఫైల్ ప్రాసెస్ మొత్తం ఆన్లైన్ పద్ధతిలో ప్రొసీజర్ ప్రకారం మాత్రమే నిర్వహించాలని, త్వరలో దరఖాస్తు పెండింగ్ ఎక్కడ ఉన్నది చెక్ చేసుకునే అవకాశం ప్రజలకు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హై కోర్టు నుంచి వచ్చే తీర్పు మేరకు సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం వాటిని మినహాయించి మిగిలిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టు లక్ష్యం

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**దేవరకొండ, జులై 15, ప్రభాతవార్త:** అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష ్యమని, కమ్యూని జానికి అంతం లేదని, మానవ సమాజం ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుం దని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళ ారం పట్టణంలో ముదిగొండ రోడ్డులో ఉన్న సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సిపిఐ నల్లగొండ జిల్లా 23వ మహాసభలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో అత్యంత శ్రమజీవులు, కార్మికులు కలిగిన పెద్ద పార్టీ కమ్యూనిస్టు అని, ప్రపంచంలో ఏ దేశంలో నైనా కమ్యూనిస్టులు ఉంటారని గుర్తు చేశారు, కాంగ్రెస్ బిజెపి లాంటి ఇతర బూర్జువా పార్టీలు వారి ప్రాంతాలకు మాత్రమే పరిమితం అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేస్తుందని, పేదల పక్షాన నిలబడేది ఎర్ర జెండా పార్టీ అని కొనియాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అమిత్ షా 2026 మార్చి వరకు అంతం చేస్తామని చెప్పడం దుర్మార్గం అని ఆరోపించారు. ఎన్నికల పొత్తులో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ కి మద్దతు ఇచ్చినప్పటికీ జిల్లాలో ఉన్న ప్రధానమైన సమస్య లపై పోరాడవలసిన అవసరం కమ్యూనిస్టులకు ఉందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిపిఐ పార్టీ అనేక సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని , నాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన మహోత్తరమైన చరిత్ర జిల్లాకే దక్కిందన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేయకుంటే జిల్లాలో దిగ్బంధం చేసేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 26న ఖమ్మం జిల్లాలో జరిగే సిపిఐ 100 వసంతాల జాతీయస్థాయి ముగింపు బహిరంగ సభకు దేశం నలుమూల నుండి లక్షలాదిమంది తరలి వస్తున్నారని, నల్లగొండ





జిల్లా నుండి కూడా లక్షలాదిమంది కమ్యూనిస్టులు తరలి రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు . మహాసభకు ముందు సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి సిపిఐ పతకాని ఎగురవేశారు.

### ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిజాన్ని అంతం చేయలేరు

కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూ నిజాన్ని అంతం చేయాలని చేస్తున్న కుట్రలు సమంజసం కాదని కమ్యూనిజం అజేయమని కమ్యూనిజానికి అంతం లేదని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దేశంలో మతోన్మాదం రోజురోజుకు పెట్రేగి పోతుందని అధికారం ఓట్ల కోసం బిజెపి మతోన్మాద ఎజెండా ఎంచుకొని ప్రజలకు మధ్య చిచ్చు పెట్టి అధికారం కోసం పాకులాడు తుందని, దేశ యువత ప్రజాస్వామ్య వాదులు ఆలోచించి బిజెపి చేసే కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

### పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి కాల పరిమితి, అధిక నిధులు కేటాయించాలి

కెసిఆర్ ప్రభుత్వం గత పదేళ్లలో జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో నిరక్ష్యంగా వ్యవహరించడం వల్ల జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆరోపించారు. డిండి ఎత్తిపోతల పథకానికి హడావుడిగా శంకుస్థాపన చేసినప్పటికీ డిపిఆర్ ఆమోదించకుండా ప్రాజెక్టుకు ఎక్కడి నుండి నీరు తెస్తారో అనేది స్పష్టత లేకుండానే ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టుకు 1800 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని, కేవలం నిధులు కేటాయించడమే కాకుండా కాల పరిమితి ప్రకటించి అధిక నిధులు కేటాయిస్తే తప్ప పూర్తి కాదని పేర్కొన్నారు. గోదావరి జలాలను ఆంధ్ర ప్రాంతానికి తరలించుకోవాలనే ప్రయత్నంలో భాగంగానే బనకచర్ల ప్రాజెక్టు ప్రస్తావన ముందుకు వస్తుందని బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ కరువు పీడితతో అనేక ఇబ్బందులు పడ్డ ప్రజలకు ఫార్మా కంపెనీల ద్వారా కాలుష్యం వెదజలు ్లతుందన్నారు. ఇప్పటికే చౌటుప్పల్ లాంటి ప్రాంతం కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాలకు గురై ఇబ్బందులు పడుతున్నారని ఈ ఫార్మా కంపెనీలను రాకుండా అడ్డుకోవాలన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మహాసభలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించబోతున్నామని స్పష్టం చేశారు. జరిగిన మహాసభలో పల్లా దేవేందర్ రెడ్డి, పి . వెంకటేశ్వర్లు, బొల్లె మంజుల అధ్యక్షత వహించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, బుజ్జిని రత్నాకర్ రావు, ఉజ్జిని యాదగిరిరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, నాయకులు శ్రావణ్ కుమార్, పబ్బు వీరస్వామి, అంజ చారి, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, నరసింహ, రామచంద్రం, రామలింగయ్య, వలమల్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తా

**పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి**

**పెద్దవూర జూలై 15 ప్రభాతవార్త** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు పిఆర్టియు పెద్దవూర మండల శాఖ నిర్వహించిన సభ్యత్వ నమోదు ముగింపు కార్యక్రమానికి జిల్లా ప్రధానకార్యదర్శి మేకల జానారెడ్డి హాజరై, మండల విద్యాధికారి తరి రాము అధ్యక్షతనలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూర లోమాట్లాడుతూ త్వరలోనే ఉపాధ్యాయులకు పదోన్న తులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేజీబీవీ పాఠశాల ల సమయ పాలనలో మార్పు కోసం ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అలాగే పెండింగులో ఉన్న కరువు భత్యాలు విడుదలకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే క్యాష్లెస్ ఆరోగ్య కార్డులు అందించేందుకు రాష్ట్ర సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో,రాష్ట్ర అసోసియేషటి అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, మండలఅధ్యక్షుడు ఇరుమాది పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, రాష్ట్ర అసోసియేట్అధ్యక్షులు వడ్లపల్లి వెంకటేశ్వ ర్రెడ్డి, మేదరి దేవేందర్ జిల్లా నాయకులు, గవ్వ హిమవంత రెడ్డి మండల నాయకులు, ఎండి నజీముద్దీన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ అధ్యక్షుడు దండ వీరారెడ్డి జిల్లా ఉపాధ్యాక్షురాలు శ్రీమతి లక్ష్మీ ్మ ప్రభ ,శ్రీ కళా రామమూర్తి , కాశం శ్రీనివాస్, , వై నరేందర్ తదితరులు పాల్గొన్న






## సక్రమంగా బ్యాంకు రుణాలు చెల్లించి వడ్డీ రాయితీ పొందిన ములుగు జిల్లా.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు సక్రమ చెల్లింపుల ద్వారా పొందిన వడ్డీ రాయితీ వివరములు ఆర్థిక సంవత్సరం 2023 2024 నకు గాను పొందిన రూ. 3.26 కోట్ల రూపాయలు 4409 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగినదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్, 2024 నుండి జనవరి, 2025 వరకు రూ. 8.97 కోట్ల రూపాయలు 5, 233 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగిందని, ఫిబ్రవరి, మార్చి, 2025 వరకు రూ. 1.91 కోట్ల రూపాయలు 5308 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగిందని, ఇందిరా మహిళా శక్తి సంబరాలలో బాగంగా 10.88 కోట్ల రూపాయలు వడ్డీ రాయితీ అందచేయడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నిర్దేశించిన సమయంలో గా వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలి

**ఎంపీడీవోలకు సూచించిన స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్**



**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త. జూలై 15** ప్రతి వారం నిర్వహించే వారాంతపు సమీక్షలో భాగంగా మంగళవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సోక్ పిట్ల నిర్మాణం పాఠశాలలు ,అంగన్వాడి కేంద్రాలలో న్యూట్రి గార్డెన్ల పెంపకం, వనమహోత్సవం కింద గుంతలు తవ్వడం, మొక్కలు నాటడం, నర్సరీలను చేపట్టడం, స్వచ్ఛభారత్ కింద పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ ,ఇందిరమ్మ ఇండ్లల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ, వర్మి కంపోస్ట్ తయారీ, తదితర అంశాలపై సమీక్షి ంచారు. ఈ సమీక్ష సమావేశానికి గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,డిపిఓ వెంకయ్య, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, పంచాయతీరాజ్ ఈ ఈ ,ఇతర అధికారులు, తదితరులు హాజరయ్యారు .

## జిల్లా పోలీస్ కార్యాలయంలో గడువు తీరిన కంప్యూటర్లు,ఫర్నిచర్ వేలం

**జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్**

**నల్గొండ .ప్రభాతవార్త .జూలై 15 జిల్లా** పోలీస్ కార్యాలయంలోని గడువు తీరిన వివిధ రకాల పాత టెంట్లు,ఐటీ విభాగానికి చెందిన కంప్యూటర్లు, పర్నిచర్ వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం తేది 19072025 శనివారం రోజున ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యా లయంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ వేలంలో వివిధ రకాల పాత టెంట్లు,ఐరన్ లీడింగ్ చైన్లు, కార్పెట్లు, హెల్మెట్లు, ఐటీ విభాగానికి చెందిన పర్నిచర్, కంప్యూటర్లు, ప్రింటర్లు, తదితర విడి విభాగాలు వేలం వేయనున్నారని అన్నారు. వేలంలో పాల్గొనేవారు శనివారం రోజున ఉదయం 10 గంటలకు జిల్లా కార్యాలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనగలరని తెలిపారు. పూర్తి వివరాల కొరకు వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ ని సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 8712670169

# నార్లాపురం విద్యార్థుల చైతన్యంకు మెరుగైన బోధన

ప్రతిభ వంతులుగా ఎదిగేందుకే కంప్యూటర్ డిజిటల్ క్లాసులు

ప్రాథమిక విద్యార్థులు ప్రతిభ పెరుగుటకు పరీక్షలు

తల్లిదండ్రులు పిల్లలను ప్రభు త్వ పాఠశాలకె పంపించాలి

పి ఎస్ హెడ్మాస్టర్ కొర్నిబెల్లి నారాయణ,





**మేడారం ప్రభాతవార్త జూలై 15** మండలంలోని నార్లాపురం ప్రాథమిక పాథశాల్లో విద్యాప్రమాణాలు పెరిగెందుకోసం పటిష్టచర్యలు చేపడుతున్నారు ప్రతినవంతులైన ఉపాద్యాయులు చక్కటి విద్యాబోదన చేస్తున్నారు ఇల్లుగట్టిగా ఉండేందుకు పునాదిని పటిష్టంగా నిర్మించుతారు. అదేవిధంగా చిన్నబడిలో ప్రాథమిక స్తాయిలోనె విద్యార్థులకు విద్యాబోదన మెరుగైంది బోదిస్తున్నారు. పార్యంశాలతో పాటుగా కంప్యూటర్ డిజిటల్ తరగతులను నేర్పిస్తు న్నారు. మండలంలోని నార్లాపురం చిన్నబడి విద్యాబోదనలో మండల స్తాయిలో కీర్తి,,,ప్రతిష్టలు ఉన్నాయి హెడ్మాస్టర్ కె నారాయణ ప్రోత్సా హం, ఉపాద్యాయుల కృషితో మెరుగైన విద్యాబోదన సాగుతుంది బోర్డుపై లెక్కలు లెక్కించడం, విద్యార్థులచే చదివించడం పఠనం చేయడం మూలంగా విద్యార్థుల్లో తెలివి, తేటలు పెరుగుతున్నాయి. తల్లిదండ్రులు తమపిల్లలను సర్కారు బడికి పంపిస్తె మీపిల్లలు ప్రతిభ వంతులుగా ఎదుగుతారని తెలిపారు, ప్రవేటు పాఠశాలలకు పంపిస్తె డబ్బులు వృథా కావడమే కాకుండా పటిష్టంలేని పిల్లలుగా ఉంటారని తెలిపారు.నార్లాపురం ప్రాథమిక పాఠశాలు కీర్తి,ప్రతిష్టలు ఈవిద్యా సంవత్సరం మరింత పెరుగుటకు కృషిచేస్తున్నారు. నెలలో ప్రతివారం విద్యార్థులకు ప్రతిభ టెస్టులు నిర్వహించడు జరుగుతుంది. పాఠశాలలో మరుగుదొడ్లు మరమ్మత్తుకు జిల్లా కలెక్టర్ పటిష్టమైన చర్యలు తీసుకుని పనులు చేయించుటకు దృష్టిపెట్టాలని కోరారు. పాఠశాల్లో నిర్వహించె ప్రతిపేరెన్స్ మీటింగుకు హాజరుకావాలని కోరారు. మారుమూల ప్రాంతమైన తాడ్వాయి మండలంలో ఉన్నప్పటికి ప్రవేటుపాఠశాలలకు దీటుగా నార్లాపురం ప్రాథమిక పాఠశాల విద్యాశాఖ విద్యాప్రగతి కోసం ముందుకు సాగుతుంది. మండల అధికారులే కాకుండా జిల్లా అధికారులు సైతం పాఠశాల విద్యాబోదనను ప్రశంసించారు.

# ఓ యజ్ఞంవలె మహజాతరకు సిద్దం కావాలి

ఆదివాసీల సంప్రదాయానకి ప్రతిక అమ్మవార్ల పండుగ ,

తేదీలు ప్రకటించగ రంగం సిద్దం చేస్తున్న వైనం,

దేతలపండుగకు సమాయత్త వుతున్న పూజారులు ,

నిధుల మంజూరికి ప్రతి పాదన లు పంపాలని సీతక్క ఆదేశం

నిర్లక్షం వీడి పక్క ప్రణాళిక ఉండాలని ఎండొమెంట్ కమీష నర్ ఆదేశం,

ఇప్పటికి రెండు సమీక్షలు జరిగి నా గాలిలో ప్రతిపాదనలు.




**మేడారం ప్రభాతవార్త (జూన్ 14)** కోట్లాదిమంది భక్తులు కోరినకోర్కెలు తీర్చె సమ్మక్క సారలమ్మ దేవతల పండుగను ఓ యజ్ఞం వలె జరిపేందుకు సిద్దమవుతున్నారు. వచ్చే ఏడాది జనవరి 2026 28 ,29,30,32 తేదిలలో మఘశుద్దపౌర్ణమి రోజున బుధ, గురు, శుక్ర శని వారాలలో జాతరను నిర్వహించుటకు పూజారుల సంఘం నిర్ణయించింది. పూజారుల సంఘం అద్యక్షులు సిద్దబోయిన జగ్గారావు ఆద్వర్యం లో పూజారులు సమావేశమై ఖరారు చేసిన తేదిలప్రకారం జరుగుతుందని ప్రభుత్వా నికి, దేవాదాయ కమీషనర్ ,కలెక్టర్ ,కుతెలిపారు. దేవాదాయ మంత్రి,,శిశు,పంచాయతీరాజ్ శాఖ మంత్రిసీతక్కకు తెలిపెను, ఆరునెలల ముందుగా తేదీలు ప్రకటిస్తె చేపట్టె శాశ్వతపనులు నాణ్యతగా చేసెందుకు వీలుగా ఉంటుందని సూచించారు కాని అదికారులు మాత్రం పాతబాటలోనె పయనిస్తున్నారు. భక్తుల రద్దీమాత్రం రోజురోజుకు పెరుగుతుంది, దేవాదాయ శాఖ అదికారులు ముందస్తుగానె ఉన్నారు. కొత్తగా వచ్చిన ఈ ఓ కూడ చురుకైన అధికారిగా పనులు చేసెవిధంగా అడుగులు ముందుకు వేస్తున్నారు. ఇప్పటికే కొన్నిపనులు శాశ్వతంగా చేపట్టినవి దగ్గర పడుతున్నాయి. గతంలో జరిగిన లోటుపాట్లను ఈసారి జరుగ కుండా ఉండాలని సీతక్క అధికారులను ఆదేశించారు. జిల్లాకలెక్టర్ దివాకర్ టి ఎస్ వారంరోజుల కిందట మేడారాన్ని సందర్శించారు. ఎక్కడ ఏ పనూలు చేపడుతున్నారనేది పరశీలించారు. ..ఇప్పటికి జరిగిన రెండు సమీ క్షలు,ఇప్పటికి జాతర నిర్వహనపై శాశ్వతపనుల కోసం రెండుదపాలుగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. అయినప్పటికి అధికారులు మాత్రం నిర్లక్షంవీడటం లేదనే విమర్లలు వస్తున్నాయి,,ఒకదపాగా మంత్రి, వ ౦ ం ో క ు ద ు ా ా ా దేవాయకమీషనర్ శైలజా రామయ్యర్, ప్రభుత్వప్రత్యేక సలహదారు అధికారులతో మేడారంలో సమీక్షనిర్వహించారు. పనులంటే ఆశా,మాషిగా చేసెవిధంగా ఉండవద్దని పక్కాప్రణాళికతో సిద్దంగా ఉండాలని ఆదేశించారు నిర్లక్షంగా ఉంటె బాగుండదన్నారు మళ్లిజూలై 20 నవస్తానన్నారు. ఇప్పటివరకు ఏ శాఖ అధికారులు కూడ మేడారం సందర్శించలేదు. ఈ వారంలో మంత్రిసీతక్క సమీక్ష నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. గిరిజన సంప్రదాయకంగా సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవింద రాజుల పండుగను నిర్వహించెందుకు పూజారులు, గిరిజనపెద్దలు,





గిరిజన సంఘాలు సూచనలు తీసుకోవాలని అధికారులను దేవాదాయ శాఖ కమీషనర్ ఆదేశించారు. గీరిజన పూజారుల సలహలు, వాల్లు పూర్వంనుంచి పెద్దలు ఏవిదంగా పండుగను చేసేది కమీషనర్ అడిగీ తెలుసుకున్నారు. పూజాకార్యక్రమం, చిలకలగుట్ట విశిష్టత తెలుసుకున్నారు. గీరిజనులు కోరిన విధంగానే జాతర జరిపించాలని పూజారులు, గ్రామపెద్దలు ఆచారాలె సమ్మక్క సారలమ్మ దేవతలు పండుగ ఉంటుందన్నారు. అదికారులు మాత్రంజాతర సమీక్షలకు ప్రతి పాదలతో రావాలని ఆదేశించారు.సమీక్షలో పనీక్షకు వస్తె చేతుల్లో ఫైళ్లుండవు వట్టిచేతులతో వచ్చి ఎక్కడెక్కడ పనులు చేపడుతున్నారో చెప్పాలని, ఆడిగితె తడబడటం చెప్పలేక పోవడం జరుగుతుంది. పక్కప్రణాళికతో రావాలని సూచించారు. మరోసమీక్షకు ఏం జరుగు తుందో,,?!!!!!!!!!మరో సమీక్షకైన అధికారులు మేలుకునేనా? సందేహలు వస్తున్నాయి. అధికారులు అంతా నిర్లక్షపు నీడనువీడటం లేదనె విమర్సలు వస్తున్నాయి. శాశ్వతంగా చేపట్టే పనులు తెలువకపోవడం, విడ్డూరంగా ఉంది హర్కిటిక్ మ్యాపును చూపించగా జాతరలో ఏది ఎక్కడ ఉందొ మ్యాపుచూసి అధికారులు చెప్పలేకపోవడం ఆశ్చర్యం వేసింది అన్నిశాఖలలో ఒకరె అధికారి చెప్పడం తొ ఎండొమెంట్ కమీషనర్, కలెక్టర్ ,విస్మయం చెందారు. దీన్నిబట్టి చూస్తె జాతర నిర్వహణపై నిర్లక్షపు నీడలో ఉన్నట్లు వెల్లడైంది. మళ్లీ జాతరకు ఏం జరుగుతుందో తెలియని విధంగా ఉందంటున్నారు ఇప్పటికైన అధికారులు మేలుకుంటె బాగుంటుంది. ఇకపోతే ఐటిడి ఏ అదికారులు జాతరవిషయాలె పట్టించుకోవడం లేదనె ఆరోపనలు వస్తున్నాయి జిల్లాకలెక్టరేటంతా ఉన్నా ఐటి డి ఏ కు జాతరలో సగబాగం పనులను పట్టించుకోవల్సి ఉందంటున్నారు.

ఏటూరునాగారం వార్త

## ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం శక్తివంతం చేయడం

గోవిందరావుపేట ప్రభాతవార్త.



జూలై 15న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం జరుపుకుంటారు.యువతకు ఉపాధి,వ్యవస్థాపకత మరియు స్థిరమైన జీవనోపాధి కోసం నైపుణ్యాలను అందించడంలో ఈ దినోత్సవం ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. మంగళవారం మండలంలోని, చల్వాయి గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కాలేజీలో,గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మై భారత్ యువతా వ్యవహారాలు మరియు క్రీడల శాఖ మరియు యువ భారత్ ములుగు సౌజన్యంతో,యువత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రథం కోఆర్డినేటర్ బండారి అనిల్ కుమార్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు స్కిల్స్, స్కిల్ ట్రైనింగ్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమం థీమ్ ఏఐ మరియు డిజిటల్ స్కిల్స్ గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించబడి, అందులో విజేతలైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు జి.ఉదయశ్రీ,ఎం. వనిత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ సందర్భాన్ని ఎంతో ఉత్సా హంగా కొనసాగించారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం.

పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాల కీలకమైన పాత్ర అని పసర ఎస్.ఐ. అచ్చు కమలాకర్ అన్నారు. మంగళవారం చల్వాయి గ్రామంలో తాళ్ల సతీష్, మోడం రమేష్, బద్దం మల్లారెడ్డి, వ్యాపారస్తులు, దాతల సహకారంతో, ఏర్పటు చేసిన కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్, ఐ. మాట్లాడుతూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సి సి కెమెరాలు నిరోధిస్తాయని, వాటి ప్రాముఖ్యతను ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు. జన సంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, చల్వాయి గ్రామంలో వ్యాపారస్తులందరూ తప్పకుండా తమ షాపుల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు వ్యాపారస్తులు యువత సహకరించాలని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ఎస్. ఐ.అన్నారు.

# సింగరేణి సంస్థకు లాభాలేంత....కార్మికుల వాటా ఎంత...?

**ఆర్థిక సంవత్సరం ముగిసి నాలుగు మాసాలు**
**లాభాల విషయంలో స్పష్టత ఇవ్వని సింగరేణి**
**వాటా పెంచి అందజేయాలని కార్మికుల డిమాండ్**

భూపాలపల్లి, జూలై15, ప్రభాతవార్త: ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విస్తరించి ఉన్న ఏకైక భారీ పరిశ్రమ సింగరేణి కాలరీస్ కంపనీ ప్రతి ఏటా లాభాలను గణనీయంగా ఆర్జిస్తుండగా వాటాను ప్రకటించటంలో జాప్యం చేయటం జరుగుతున్నది. ఆర్థిక సంవత్సరం ముగిసి నాలుగు మాసాలు దగ్గర పడుతున్నా నేటి వరకు సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాలను ప్రకటించకపోవటంతో కార్మికులు నిరసన తెలుపుతున్నారు. ఓ వైపు లాభాల విషయంలో నాలుగు మాసాలు దగ్గర పడుతున్నప్పటికి యాజమాన్యంకు స్పష్టత రాకపోవటం ఎంటనీ కార్మిక కుటుంబాలు ప్రశ్నిస్తున్నాయి. కార్మికుల శ్రమ శక్తితో సింగరేణి సంస్థ లాభాల బాటలో పయనిస్తున్న క్రమంలో ప్రతి ఏటా వాటాను చెల్లించటంలో యాజమాన్యం మాత్రం జాప్యం చేయటం పట్ల కార్మిక లోకం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ పలు రంగాల్లో గణనీయంగా రాణించటంతో సంస్థకు సుమారు 5 వేల కోట్ల లాభాలు వచ్చినట్లు తెలుస్తోంది. బొగ్గు ఉత్పత్తి రంగంతో పాటు విద్యుత్ రంగంలో రాణిస్తున్న సింగరేణి సంస్థ ఇతర రంగాలపై దృష్టి సారించింది. ప్రతి ఏటా అనాదిగా వస్తున్న వాటాను చెల్లించే విషయంలో పోరాటాల ద్వారానే సాధించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. తమ శ్రమ శక్తితో వస్తున్న లాభాలను అడుక్కోవాల్సిన దుస్థితి ఎంటనీ ప్రశ్నిస్తున్నారు. నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నా, నేడు బంగారు కలలు కన్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నా అదే పరిస్థితి నెలకొనటం పట్ల కారి ్మక కుటుంబాలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా 2024=25 ఆర్థిక సంవత్సరంలో 69.01 మిలియన్ టన్నులు బొగ్గు ఉత్పత్తి లక్ష్యంను పలు అవరోధాలను దాటిన సింగరేణి సంస్థ నాలుగు మాసాలు గడుస్తున్నప్పటికి ఆర్జించిన లాభాలను ప్రకటించటంలో తాత్సారం చేస్తున్నది. అయితే వార్షిక లాభాలతో కార్మికుల వాటా ముడిపడి ఉంది. దీంతో సంస్థ ఆర్జించిన లాభాలు తేలాల్సి ఉండగా వాటాను సైతం ప్రకటించాల్సి ఉంది. ప్రతి ఏటా సింగరేణి సంస్థ ఉత్పత్తి లక్ష్యాలను పెంచుతున్నప్పటికి కార్మికులు మరింత ఉత్సాహంతో పని చేస్తూ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించి సంస్థను అగ్రభాగానా నిలపి లాభాల్లో దుసుకు పోయేందుకు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. లాభాల వాటా కోసం సమ్మె బాట పడితే కాని సంస్థ స్పందించే అవకాశం ఉండేది కాదు. 1999 నుండి 27 ఏళ్లుగా సింగరేణి కార్మికుల అంకుఠిత దీక్ష ఫలితంగా లాభాలను వరుసగా గడించటం జరుగుతున్నది. అయితే దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థ చెల్లించని విధంగా సింగరేణి పరిశ్రమలోని ఉద్యోగులకు ఇప్పటి వరకు కోట్లాది రూపాయలను వాటా కింద పంపిణీ చేయటం జరిగింది. 1999-2000లో అప్పటి సీపీఐ, ఏఐటియుసి నాయకుల చొరవతో 10 శాతంతో మొదలైన వాటా ప్రతి ఏటా పెరుగుతున్నది. సింగరేణి యాజమాన్యం వాటా పెంచుతున్నందున రెట్టింపు ఉత్సాహంతో కార్మికులు సైతం అదే రీతిలో ఉత్పత్తి ఉత్పాదకతను గణనీయంగా పెంచటంలో తమ రక్తంను చెమటగా మార్చి పని చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ సారి గత ఆర్థిక సంవత్సరం సాధించిన లాభాల్లో మాత్రం 40 శాతం వాటాను ఇవ్వాలని కార్మికులు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### 1999-2000 నుంచి కార్మికులకు లాభాల వాటా

సింగరేణి పరిశ్రమ 1999కు ముందు ఖాయిలా పడి మూతపడే దిశగా పయనిస్తున్న క్రమంలో నాటి ఉమ్మడి తెలంగాణ రాష్ట్రాల సీఎం చంద్రబాబునాయుడు సంస్కరణలకు తెరతీశాడు. అదే సమయంలో సీపీఐ ఎంపి, ఏఐటియుసి జాతీయ నాయకుడుగురుదాస్‌దాస్ గుప్తా ఆద్వర్యంలో నాయకులు సింగరేణిలో సమ్మెల నివారణతో పాటు ఉత్పత్తి పెంపుకు తగు సలహాలు సూచలను ఇచ్చారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సింగరేణిలో లాభాలు వస్తే కారి ్మకులకు వాటా ఇవ్వాలని కోరగా అందుకు సానుకూలంగా సీఎం స్పందించారు. ఆ ఆర్థిక సంవత్సరంలో గని కార్మికులు సంస్థను కాపాడుకోవటం కోసం ఉత్సాహంగా పని చేసి నిర్దేశిత లక్ష్యంను సాధించటంతో పాటు లాభాలను అర్జించుటకు కారకులయ్యారు. దీంతో ఇచ్చిన మాట ప్రకారం 1999-2000 నుండి వాటాను మొదటి సారిగా 10 శాతం ఇవ్వటం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి ఏటా వాటాను అధికారంలో ఉన్న పాలక ప్రభుత్వం వాటాను పెంచుతూ వచ్చింది.

సింగరేణి యాజమాన్యం ఏటా ఆర్జించే లాభాల నుండి వాటాను ప్రకటించటం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదికలను పంపిన అనంతరం పరిశీలన చేసిన తర్వాత వాటాను ప్రకటించటం జరుగుతుంది. గత ఏడాది లాభాల వాటాను 33 శాతం ప్రకటించి కార్మికులకు అందజేయటం జరిగింది. ఈ సారి మరింత పెంచే అవకాశాలు కనబడుతున్నాయి. త్వరగా లాభాలను ప్రకటన చేసి వాటాను తేల్చటం కోసం సీఎంకు నివేదిక ఇచ్చేందుకు సింగరేణి అధికారులు ఇంటర్నల్ అడిట్‌ను వేగవంతం చేస్తున్నాయి. కార్మికుల మాత్రం త్వరలో లాభాలను ప్రకటించి వాటాను సైతం తేల్చి అందజేయాలని కోరుతున్నారు.

**కార్మికులకు మెరుగైన వాటా అందజేస్తాం...**
**బి జనక్‌ప్రసాద్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్;**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బొగ్గు రంగ పరిశ్రమలో అనేక మార్పులు వచ్చాయి. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు ఇతర రంగాల్లో రాణించటం జరుగుతుందంటే ఇందుకు ప్రధానంగా సింగరేణి కార్మికుల శ్రమ మాత్రమే. త్వరలో కోల్‌బెల్ట్ ప్రాంత మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలసి సీఎం, డిప్యూటి సీఎంను కలసి కార్మికులకు మెరుగైన లాభాల వాటాను అందజేయటం జరుగుతుంది.

**నిఖర లాభాలను ప్రకటించి వాటాను అందజేయాలి.....**
**కొరిమి రాజ్‌కుమార్, ఏఐటియుసి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి;**



సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన లాభాలను ముందస్తుగా ఆడిట్ అనంతరం విడుదల చేయాలి. సింగరేణిలో వచ్చిన నిఖర లాభాలను ప్రకటించిన అనంతరం అందులో ఎటువంటి కోతలు లేకుండా కార్మికులకు లాభాల వాటాను ప్రకటన చేసి సత్వరమే అందజేయాలి. ప్రతి ఏటా లాభాల వాటాను పంచటంలో జాప్యం చేస్తున్నారు. పోరాటాలతో వాటాను సాధించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సారి సింగరేణి సంస్థ ఇచ్చిన టార్గెట్‌ను కార్మికులు పూర్తి చేసినందున వాటాను అందజేయాలి.

**కార్మికులకు 40 శాతం వాటాను అందజేయాలి...**
**మిర్యాల రాజిరెడ్డి, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి;**



సింగరేణి కార్మికుల శ్రమతో గత కొన్నేళ్ల నుండి సంస్థ లాభాల బాటలో పయనిస్తున్నది. టిఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రతి ఏటా లాభాల వాటాను పెంచి అందజేయటం జరిగింది. అంతే కాకుండా కార్మికులకు సంబందించిన అనేక ప్రయోజనాలను కల్పించాం. గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను తక్షణమే ప్రకటన చేసి 40 శాతం వాటాను కార్మికులకు ఎటువంటి జాప్యం లేకుండా అందజేయాలి.

**త్వరలో అందజేస్తాం....ఎన్ బలరాం, సింగరేణి సీఎండీ**



గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ సుమారు 5 వేల కోట్లు లాభాలను ఆర్జించింది. ఇందులో కొత్త ప్రాజెక్టులు, సర్వేలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల రూపంలో చెల్లింపుల అనంతరం మిగిలేది నికర లాభాలు. ఇందులో నికర లాభలను కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయ టం జరుగుతుంది. లాభాల వాటాను త్వరలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు కార్మికు లకు అందజేయటం కోసం చర్యలు తీసుకుంటాం.

**సింగరేణి సాధించిన లాభాలు**

| ఏడాది | ఉత్పత్తి(మి.ట) | లాభాలు(కోట్లలో) | వాటా | చెల్లించింది (కోట్లలో) |
|---|---|---|---|---|
| 2010=11 | 51.33 | 351.37 | 16 | 56.21 |
| 2011=12 | 52.21 | 358.27 | 17 | 60.90 |
| 2012=13 | 53.19 | 401.00 | 18 | 72.18 |
| 2013=14 | 50.40 | 418.74 | 20 | 83.74 |
| 2014=15 | 52.54 | 490.44 | 21 | 102.99 |
| 2015=16 | 60.33 | 1066.13 | 23 | 245.21 |
| 2016=17 | 61.34 | 395.38 | 25 | 98.00 |
| 2017=18 | 62.01 | 1212.75 | 27 | 327.44 |
| 2018=19 | 64.50 | 1766.00 | 28 | 494.00 |
| 2019=20 | 64.02 | 993.86 | 28 | 278.28 |
| 2020=21 | 50.58 | 272.64 | 29 | 79.06 |
| 2021=22 | 65.00 | 1227.00 | 30 | 368.00 |
| 2022=23 | 67.14 | 2222.46 | 32 | 711.18 |
| 2023=24 | 70.02 | 2412.00 | 33 | 796.00 |
| 2024=25 | 69.01 | ........ | ... | ......... |

# వ్యవసాయ మార్కెట్ అభివృద్ధే పాలకవర్గ ధ్యేయం

**- రైతులకు సేవచేయడమే ప్రధాన లక్ష్యం**
**- మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్**



జనగామ టౌన్, జూలై 15 ప్రభాతవార్త : జనగామ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధే పాలకవర్గ ధ్యేయమని, అదేవిధంగా రైతులకు నిరంతరం సేవచేయడం ప్రధాన లక్ష్యమని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ అన్నారు. మంగళవారం జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మార్కెట్ కమిటీచైర్మన్ శివరాజ్ యాదవ్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా సమావేశంలో ప్రధాన ఎజెండాలైన నూతన కార్యాలయ భవనం నందు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడం గురించి, కొత్త కవర్‌షెడ్ నిర్మాణానికి సంబంధించిన మిగిలిన పనులు చేపట్టడం, కొత్త కార్యాలయం చుట్టూ సీసీనిర్మాణం చేపట్టడంతోపాటు మార్కెట్‌యార్డులో రోడ్ల నిర్మాణం చేపట్టడం గురించి చర్చించారు. అదేవిధంగా యార్డులో నూతన మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని, మురికి కాలువల మరమ్మతులు, వాటి నిర్మాణాల గురించి, అలాగే యార్డులో సీసీకెమెరాల ఏర్పాట్లు తదితర అంశాల గురించి చర్చించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డు, కార్యాలయం అభివృద్ధిలో నిరంతరం పనిచేస్తూ జనగామ రైతులకు మార్కెట్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం మార్కెట్‌లో ఖరీదు లైసెన్స్ పొందిన అతడికి నూతన లైసెన్స్ ఇచ్చి మార్కెట్ నూతన కార్యదర్శి జీవన్‌తోపాటు కలిసి సన్మానించినట్లు తెలియచేశారు. కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జి.జీవన్, ఏఎంసీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివ), ఏఎంసీ డైరెక్టర్లు బుట్‌రెడ్డి శ్రీలత రెడ్డి, నామాల శ్రీనివాస్, బానోత్ బన్సీ నాయక్, బొట్ల నర్సింగరావు, నీలం మోహన్, నాగబండి రవీందర్, తోటకూరి రమేష్ యాదవ్, శీలం కొండల్‌రెడ్డి, వనపర్తి శ్రీనివాస్, బందకుమారి, ఎండి.బాష్మియా, వర్ష సిద్దేశ్, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నెట్‌బాల్ పోటీలకు ఎంపికైన సాన్‌మారియా విద్యార్థులు

జనగామ టౌన్, జూలై 15 ప్రభాతవార్త : సౌత్ జోన్ జాతీయస్థాయి సీనియర్ నెట్‌బాల్ పోటీలకు జనగామ జిల్లాకేంద్రంలోని సాన్ మారియా సీనియర్ స్కూల్ విద్యార్థులు ఎంపికైన సందర్భంగా వారిని అభినందించినట్లు పాఠశాల స్కూల్ డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందించారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 17నుంచి 20వరకూ తమిళ నాడులో నిర్వహించే పోటీల్లో పాల్గొనే విద్యార్థులు జోషితా సునైనా, అర్చన, వైష్ణవి, అక్షయ, శృతి, కీర్తి, దిలీప్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సాన్ మారియా స్కూల్ నుంచి పోటీల్లో పాల్గొనే విద్యార్థులు మంగళవారం విద్యార్థిని విద్యార్థుల బృందంతో కలిసి సికింద్రాబాద్ నుండి తమిళనాడుకు బయలుదేరారని జిల్లా నెట్‌బాల్ అధ్యక్షులు రామస్వామి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోచ్ రవికుమార్ తెలియచేశారు.



# ఉద్యమాల నిర్మాణమే దోపిడి నివారణకు మార్గం

## పాలకుల విధానాలతో పెరుగుతున్న అసమానతలు

## ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్

## కామ్రేడ్ సాగర్,రామస్వామి నాయకత్వంలో ఎంసిపిఐ(యు)లో భారీగా చేరికలు




*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

పాలకుల విధానాలతో ప్రజల మధ్యన అసమానతలు పెరిగి దోపిడీకి గురవుతున్నారని అందుకు ప్రత్యామ్నాయంగా ఎర్రజెండా ప్రజా ఉద్యమాల నిర్మాణమే ఏకైక పరిష్కారమని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. మంగళవారం కామ్రేడ్ మాలోత్ సాగర్, కామ్రేడ్ ముక్కెర రామస్వామి ఆధ్వర్యంలో సుమారు వెయ్యి కుటుంబాల కార్యకర్తలు ప్రజలు ఎంసిపిఐ(యు) పార్టీలో జాతీయ రాష్ట్ర జిల్లా కార్యదర్శులు మద్ది కాయల అశోక్ ఓంకార్ గాదగోని రవి పెద్దారపు రమేష్ ల సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన శంభునిపేటలోని ఆర్ఆర్ గార్డెన్లో జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మద్ది కాయల అశోక్ ఓంకార్ ప్రసంగిస్తూ కమ్యూనిస్టులను, ప్రజా ఉద్యమాలను బలహీనపర్చాలని పాలకులు అన్ని విధాల కుట్రలు చేస్తున్నారని నిర్బంధాలను ప్రయోగించి కుట్ర కేసులు పెడుతున్నారని అయినా సమాజంలో దోపిడి ఉన్నంతకాలం ఎర్రజెండా ఉద్యమాలు ఉంటాయని ఎంత అణగదొక్కితే అంతకు రెట్టింపు స్థితిలో బలపడతాయని అయితే దోపిడి వర్గాలకు ఉన్న ఐక్యత కమ్యూనిస్టుల మధ్యన లేకపోవడం పాలకులకు ఒక వరంగా మారింది అన్నారు. సమాజంలోని సంపద అందరికీ సమానంగా దక్కేలా శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా కమ్యూనిస్టులు సామాజిక తరగతులు ప్రజా సంఘాలు ఐక్యంగా ప్రజా ఉద్యమాలను నిర్మిస్తే తప్ప ప్రత్యామ్నాయంగా లభించదని ఈ క్రమంలో ఎంసిపిఐ(యు) కమ్యూనిస్టులు ఐక్యతకు శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నదని కార్యకర్తల్లో బలహీనతలను లోటుపాట్లను సరిచేసి సరైన దృక్పథంతో ముందుకు సాగుతుందని తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన పార్టీలు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలపై భారాలు వేయడమే పనిగా పనిచేస్తున్నాయని ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రభుత్వ భూములకు సైతం పట్టాలు ఇండ్లు కనీస సౌకర్యాలు కల్పించకుండా తమ స్వార్థ ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా పోరాటాలే పేద ప్రజల సమస్యలు పరిష్కారం చూపాయని అన్నారు. పార్టీలో చేరిన నాయకులు మాలోత్ సాగర్ ముక్కెర రామస్వామిలు మాట్లాడుతూ తమ ప్రజా ఉద్యమ జీవితంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్న కడవరకు ఎర్రజెండా నీడన నిలవాలని నీతిగా నిజాయితీగా ఆచరణకు నిలబడే సిద్ధాంత విలువలతో పనిచేస్తున్న ఓంకార్ గారి స్థాపించిన ఎంసిపిఐ(యు) లో చేరడం మాకు గర్వకారణంగా ఉందని గతంలో పనిచేసిన ఉద్యమంలో సర్వశక్తులు వడ్డీ ఎన్నో నిర్బంధాలను తట్టుకొని కేసులో పాలై నిబద్ధతతో పనిచేసిన గుర్తించకుండా కొంతమంది వ్యక్తులు తమ సుప్రయోజనాల కోసం బలి పశువులను చేశారని అయినా మాకు ఒరిగిందేమీ లేదని అంతకంటే నీతి నిజాయితీలులతో కూడిన పార్టీలో చేరుతున్నందుకు మమ్మల్ని సాదరంగా ఆహ్వానించినందుకు పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు జిల్లాలో ప్రజా ఉద్యమాల నిర్మాణానికి తమ వంతు భాగస్వామ్యాన్ని అందిస్తామని తెలిపారు. పార్టీలో చేరిన ముఖ్య నాయకులు మాలోత్ ప్రత్యూష గణిపాక ఓదేలు మహమ్మద్ అబ్బు తాటికాయల రత్నం సింగారపు దాసు మాధవి మీరు నిసా రామస్వామి రమేష్ లక్ష్మణ్ ఆశా బేగం అనిల్ సుభాష్ కుమార్ కోటేశ్వర్ యాకయ్య బాబు రాజు రఘుపతి స్వప్న కళ లావణ్య రేణుక ముంతాజ్ ఉమాదేవి తదితరులతోపాటు వెయ్యి మంది పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు వెంటనే ప్రారంభించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 15 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు ప్రారంభించాలని కె.యూ ఐక్య కార్యాచరణ సమితి డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలో మంగళవారం ఏర్పాటు చేసుకున్న సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో తీసుకువస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను యూనివర్సిటీకి అనుకుని ఉన్న ప్రస్తుతం ఖాళీ చేసిన సి.ఆర్.పి.ఫ్ క్యాంప్ కార్యాలయం 9ఎకరాల విస్తీర్ణంలో అదేవిధంగా దానిపక్కన యూనివర్సిటీ అనుమతి లేకుండా 3ఎకరాల్లో నిర్మించిన శుభం గార్డెన్ ను తీసివేసి మొత్తం 12 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మించాలని కోరారు. అదే విధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఎలా నిర్మించాలి దానిలో యూనివర్సిటీ టీచింగ్నాన్ టీచింగ్ పిల్లలకు మరియు స్కాలర్స్ పిల్లలకు ఎంతశాతం సీట్లు ఇవ్వాలనే దానిపై త్వరలో యూనివర్సిటీ ఉద్యోగులు విద్యార్థి సంఘాల నాయకులు ప్రజా సంఘాలు మేధావులతో చర్చ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు డా.వలి ఉల ఖాద్రి(ఏ.ఐ.వై.ఫ్) డా.రాజు నాయక్, వినోద్ లోక్ నాయక్(గిరిజన శక్తి) మట్టెడ కుమార్ (కుర్స), బొట్ల మనోహర్ (బి.యస్.ఫ్), బోస్క నాగరాజు (పి.సి.యస్.ఫ్), మాసాని ప్రదీల్ (ఎస్.ఎస్.బి.ఎమ్), చాగంటి సుమన్ (బి.సి విద్యార్థి సంఘం), వంశీ కృష్ణ (పి.డి.యస్.యూ), అలువాల కార్తిక్, బందీగా రాకేశ్ (యూత్ కాంగ్రెస్), సౌరం రాహుల్ (ఎన్.ఎస్.యూ.ఐ), విద్యార్థులు రాజు కుమార్, సందీప్, రూపేష్శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ ఏర్పాట్లపై సమీక్ష

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 15 ప్రభాతవార్త :*



తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ -ఏర్పాట్లపై సమీక్ష సమావేశం కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 2025 ఆగస్టు 19 నుంచి 21 మధ్య జరగబోయే "తెలంగాణ సైన్స్ కాంగ్రెస్" సమావేశానికి సంబంధించి ఏర్పాట్లను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సమక్షంలో మానిటరింగ్ కమిటీ సభ్యులతో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో ఇప్పటివరకు పూర్తయిన ఏర్పాట్లు, మిగిలిన నిర్వహణ కార్యకలాపాలు, ముందస్తు ఏర్పాట్లు వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. వివిధ కమిటీల బాధ్యతలు, రీసెర్చ్ పేపర్ల సమర్పణ ప్రక్రియ, అతిథులకు వసతుల ఏర్పాట్లు తదితర అంశాలు ఈ సమీక్షలో ప్రధానంగా చర్చించబడ్డాయి. లోకల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి ఈ సందర్భంగా సదస్సుకు సంబంధించి నిర్వహణ, సమన్వయం, కమిటీల కార్యకలాపాలపై వివరాలు సమర్పించారు. మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య టి.మనోహర్, ఆచార్య బి.సురేష్లాల్, ఆచార్య సిహెచ్.సంజీవరెడ్డి, ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, ఆచార్య వాసుదేవ రెడ్డి, ఆచార్య టి.రవీందర్, ఆచార్య ఎస్.జ్యోతి, ఆచార్య జే. కృష్ణవేణి, ఆచార్య ఎన్. ప్రసాద్ పాల్గొన్నారు.

## డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపిన అధ్యాపకులు

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 15 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయంలో మంగళవారం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ హెచ్ఆర్ఎమ్ డిపార్ట్మెంట్ విభాగాధిపతిగా నియమితులైన డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ చార్జి తీసుకున్న సందర్భంగా శాలువాతో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం తరఫునుంచి అభినందనలు తెలియజేశారు. కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డా.శ్రీధర్ కుమార్లోద్, పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకన్న పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ బివోఎస్ డాక్టర్ గడ్డం కృష్ణ, బయో కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ మధుకర్రావు, అధ్యాపకులు డాక్టర్ ఓ రవీందర్, డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి సన్మానం

*నెక్కొండ, జూలై 15, ప్రభాతవార్త*



నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్‌ను మూడవ సారి ఎన్నికైన సందర్భంగా మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి సన్మానం చేశారు. వీరితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులను మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కాంగ్రెస్ నాయకులు కక్కెర్ల నాగయ్య, తాళ్లపల్లి భాస్కర్ తిరునాల్‌నాయక్, మూడు బాలాజీ, నాయక్ రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ ముందుంటుంది

### నూతన అధ్యక్ష కార్యదర్శులు కమిటీ ఎన్నిక

*వరంగల్ క్రైం జూలై 15 ప్రభాతవార్త*



సమాజ సేవలో రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ ముందు వరుసలో ఉంటుందని నూతన అధ్యక్షుడు మదూరి గణేష్ కుమార్, కార్యదర్శి కొన్న హరినాథ్ అన్నారు. రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ 37వ వార్షికోత్సవం వేడుకలు సాయినగర్ కాలనీలోని పి ఆర్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డి జి ఈ ఉదయ్ ఫిలాది గెస్ట్ ఆఫ్ ఆనర్ గా పి డి జి డాక్టర్ శరత్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్ ఏజీ ఎస్ నరేష్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బి రవీందర్ రెడ్డి పాల్గొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మదూరి గణేష్ కుమార్ కార్యదర్శిగా పొన్న హరినాథ్ కోశాధికారి బండారి కుమార్ ఎన్నికైనరని అధ్యక్షుడు తెలిపారు. నూతన కమిటీని రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులు మాజీ అధ్యక్షులు నూతన కమిటీ ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసి రోటరీ క్లబ్ విశిష్టతను తెలిపారు. సమావేశానికి వివిధ రోటరీ క్లబ్బుల అధ్యక్ష కార్యదర్శులు రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## తోట స్వప్నకు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 15 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టుగా పనిచేస్తున్న టి.స్వప్నకు నురూల్ ఇస్లాం సెంటర్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ కన్యాకుమారి డీమ్డ్ టు బి యూనివర్సిటీ తమిళనాడు ప్రొఫెసర్ మేనక పర్యవేక్షణలో ఈసీఈ డిపార్ట్మెంట్‌లో ఆన్ అప్రోచ్ టూ ఐడెంటిఫై ది పట్టేర్న్ను ఇన్ అనమోలీ డిటెక్షన్ బేస్డ్ అన్ క్లస్టరింగ్ మెథడ్ అనే అంశం పైన పరిశోధన చేసిన పరిశోధన గ్రంథానికిగాను డాక్టరేట్ అవార్డును ప్రకటించారు. స్వప్న గతంలో కాకతీయ యూనివర్సిటీలో హాస్టల్స్ జాయింట్ డైరెక్టర్‌గా పని చేయడం జరిగింది. ఈమె జాతీయ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని ఐదు జనరల్‌లో పత్రాలు ప్రచురితమైనవి స్వప్నకు కాకతీయ యూనివర్సిటీలోని అధ్యాపకులు బోధనేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# నూతన గృహ నిర్మాణ పట్టాలు అందజేత

తరిగొప్పుల, జూలై 15 ప్రభాతవార్త :



ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యే కోటప్రకారం తరిగొప్పుల ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అర్హులైన నిరుపేదలకు 17ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు మంగళవారం పంపిణీ చేశారు. బారాస ప్రభుత్వం అధికారంలో లేకున్నా నిత్యం జనగామ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం తపించే ప్రజా నాయకుడు మన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ, ప్రభుత్వ అధికారులు, మాజి సర్పంచ్ ప్రభుదాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు అంకం రాజారామ్, చెన్నూరి సంజీవులు, ఏడేళ్లి శ్రీనివాస్ రెడ్డి, నేతుల సత్తయ్య, పాండ్యల రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి ధర్నా బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

బచ్చన్నపేట, జూలై 15 ప్రభాతవార్త :



మంగళవారం ఇందిరా పార్క్, హైదరాబాద్ వద్ద నిర్వహించిన బిసిలతో ధర్నాకు మండలానికి చెందిన బిసి ప్రజా ప్రతినిధులు నాయకులు తరలి వెళ్లారు. ధర్నాలో కామారెడ్డిలో చేసిన బిసి డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42శాతంరిజర్వేషన్ ఇస్తున్నాం అని చెప్పే ప్రభుత్వం వెంటనే అట్టి బిల్లుకు చట్టభద్దత కలిపించి అమలులోకి తీసుకురావాలని, ఇట్టి రిజర్వేషన్‌ను అన్ని రంగాలలో అమలు చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో బచ్చన్నపేట మండలం నుండి తాజా మాజీ ఎంపిపి బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, ఎపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు దూడేల కనుకయ్య గౌడ్, మాజీ ఎంపిటిసిలు గూడెపు లతశ్రీ తిరుపతి గౌడ్, తాజా మాజీ సర్పంచులు ముషిని సునీతారాజుగౌడ్, కోనేటి స్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ బాలచందర్, మండల నాయకులు జూకంటి కిష్టయ్య, కట్కూర్ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ముషిని శ్రీశైలం గౌడ్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొంపల్లి




నర్మెట, జూలై 15 ప్రభాతవార్త :

జిల్లా ఫోటోగ్రాఫర్ సంఘం ప్రధాన కార్యదర్శిగా కొంపల్లి భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నర్మెట మండలంలోని వెల్దండ గ్రామానికి చెందిన కొంపల్లి భాస్కర్ జిల్లా ఫోటోగ్రాఫర్ సంఘానికి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మండల ఫోటోగ్రాఫర్ మంగళవారం శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ సహకరించిన ఫోటోగ్రాఫర్ అందరికీ నా యొక్క కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి నావంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వలబోజు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు వలబోజు రమేష్, ఫోటోగ్రాఫర్లు గొలుసుల కరుణాకర్, కంతి శరన్, గుండేటి రామచందర్, వినోద్, లక్ష్మణ్, మహేష్, శ్రీకాంత్, రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు

రఘునాథపల్లి, జూలై 15 ప్రభాతవార్త :



మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామం బూత్ ఉపాధ్యక్షులు తుడి రజినీకాంత్ మాతృమూర్తి తూడి ఎల్లమ్మ మంగళవారం మరణించారు. బిజెపి రాష్ట్ర నాయకులు కావటి ముత్యాలు ఎల్లమ్మ భౌతికకాయం సందర్శించి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు దైతలరంజిత్, యువమోర్చా జిల్లా కార్యదర్శి బొల్ల అఖిల్, మండల నాయకులు దేవునూరి రాజు, సీనియర్ నాయకులు తుడి భిక్షపతి, బూత్ అధ్యక్షులు చిన్నం రజినీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అష్టదళ పాద పద్మారాధన పూజ



చిల్పూర్, జూలై 15 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలకేంద్రంలో ఉన్న అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి సన్నిధిలో ఆలయంనందు మంగళవారం పురస్కరించుకొని శ్రీ స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన పూజ, బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ శ్రీ పొట్లపల్లి శ్రీధర్ రావు-కిరణ్మయి దంపతులు ప్రత్యేకపూజలు చేశారు. స్వామివారి అష్టదళ పాద పద్మారాధనకు వివిధ గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, అర్చకులు బి.రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరి చొరవతో చెరువుల్లోకి నీటి విడుదల

బచ్చన్నపేట, జూలై 15 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిసిసి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చెరువులలోకి దేవాదుల గోదావరి జలాల నీటి విడుదల చేస్తున్నట్లు చేర్యాల వ్యవ సాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి అన్నారు. సీఎం చొరవతో రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రతాపరెడ్డి చొరవతో జనగామ నియోజకవర్గంలోని చెరువు నింపడానికి ప్రత్యేకంగా ప్రణాళిక చేపట్టి నియోజవర్గాలలోని చెరువులను నింపడమే ధ్యేయంగా మంగళవారం నుండి 15రోజులపాటు నిరంతరంగా దేవాదుల గోదావరి జలాలతో జనగామ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం కొమ్మూరి ప్రతాపరెడ్డి లక్ష్యం అని తెలిపారు. మండలంలోని ప్రతీచెరువు నింపడానికి అధికారులతో మాట్లాడి ప్రతి గ్రామానికి దేవాదుల గోదావరి జలాలు అదే విధంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం

తరిగొప్పుల, జూలై 15 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలపరిధిలోని బొంతగట్టు నాగారం, బొత్తల పర్రె, భోజ్యా తండా, జాల్బాయ్ తండా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల



అధ్యక్షుడు వగల బోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతీ కార్యకర్త రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సైనికులుగా పనిచేయాలని, అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వ పాలన లో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల లోకి తీసుకు వెళ్లి వివరించాలన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కత్తుల సాయి రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం డి యాకుబ్, మండల యువ నాయకుడు బైకాని బాలరాజు యాదవ్, సీనియర్ నాయకులు బృంగి శివకుమార్, సదానందం, సురేందర్ రెడ్డి, గోరంతల వీరన్న, జొన్నగోని శ్రీనివాస్, నాము శ్రీనివాస్, ముండవర్ దేవేందర్, శ్రీపాల్ రెడ్డి, నాగరాజు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుకరవాణా ట్రాక్టర్ల పట్టివేత

బచ్చన్నపేట, జూలై 15 ప్రభాతవార్త :

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ హమీద్ తెలిపారు. బచ్చన్నపేటకు చెందిన ట్రాక్టర్ యజమాని మిన్నలాపురం విజయశాంతికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కందుల వెంకటేష్, మరో ట్రాక్టర్ యజమాని గజ్జెలశేఖర్, వెంకటయ్యలకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గుజ్జిక నవీన్, ట్రాక్టర్ యజమాని కర్రె సాగర్‌కు చెందిన ట్రాక్టర్ కర్రె సతీష్‌లు ఇసుక అక్రమ రవాణాచేస్తుండగా సదాశివపేట వాగువద్ద మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# జనగామ వార్త



## జనగామ కోర్టులోని కేసులు పలు అంశాలపై సమీక్ష

జనగామ టౌన్, జూలై 15 ప్రభాతవార్త :



జిల్లా న్యాయ సేవఅధికారి సంస్థ చైర్ పర్సన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ (ప్రధాన న్యాయమూర్తి) బి.ప్రతిమ ఆధ్వర్యంలో మంగళవారం జనగామ కోర్టుకు సంబంధించిన సబ్‌జైల్, పోక్సో కేసుల మీద, ఇతర జిల్లా జైల్‌లో ఉన్న జనగామ కోర్టుకు సంబంధించి ఉన్న విచారణ ఖైదీల గురించి (నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ) జాతీయ న్యాయ సేవ అధికారి సంస్థ ఆదేశానుసారం మంగళవారం అండర్ ట్రయల్ రివ్యూకమిటీ సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యముగా బెయిల్ గ్రాంట్ అయ్యి ఆర్థిక స్తోమత లేని పేదవారి గురించి, ష్యూరిటీలు పెట్టుకోలేని విచారణలో ఉన్న ఖైదీల గురించి చర్చించారు. ఈ రివ్యూ లో సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, డిసిపి రాజమహేంద్ర నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, సబ్ జైల్ సూపర్డెంట్ కృష్ణకాంత్ పాల్గొన్నారు.

## శాఖాంబరీగా బాలాజీనగర్ రేణుక ఎల్లమ్మ



జనగామ కల్చరల్, జూలై 15 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని మూడవ వార్డు పరిధిలో ఉన్న బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ఆషాడమాసం పురస్కరించుకొని వైభవోపేతంగా ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల కార్యక్రమాన్ని ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారు శాఖాంబరి అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అమ్మవారిని అలంకరించారు. కాలనీలోని మహిళా భక్తులు బోనాలతో ర్యాలీగా ఆలయానికి చేరుకొని ప్రదక్షిణలు చేశారు. అమ్మవారికి జలకడవడలతో కలశాలతో అభిషేకాలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, అందరు పిల్లాపాపలతో చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. కాలనీ పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

రఘునాథపల్లి, జూలై 15 ప్రభాతవార్త :



బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కాకుండా చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని మాజీ ఎంపీపీ, బీ ఆర్ ఎ స్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.కుమార్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నాకు రఘునాథపల్లి మండలం నుండి వివిధ వాహనాల్లో వై.కుమార్ నాయకత్వంలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరుగుతుందనే భావనతో బిఆర్ఎస్ ధర్నా చేపట్టిందన్నారు. పార్లమెంటులో బిల్లు ఆమోదిస్తేనే విషయం కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలుసు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేసేందుకు చేసే కుట్రేనని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో కంచనపల్లి మాజీ ఎంపిటిసి గవ్వాని నాగేశ్వరరావు, బండి కుమార్, ముప్పిడి సాంబ, పెరబోయిన పరుశరామ్, బాల్నె పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని రక్షించేది కమ్యూనిస్టులే

**-మతతత్వ రాజకీయాలతో దేశ ప్రజలను విభజిస్తున్న బిజెపి**

**-సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు**



నర్సంపేట, జులై 15, ప్రభాతవార్త

దేశాన్ని రక్షించేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా నర్సంపేటలో సిపిఐ మండల 14వ మహాసభ ఘనంగా జరిగింది. మంగళవారం నర్సంపేట పట్టణంలో మేర భవన్‌లో గడ్డం నాగరాజు, పిట్టల సతీష్, అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మతతత్వ రాజకీయాలతో దేశ ప్రజలను బిజెపి విభజిస్తున్నదని విమర్శించారు. కేంద్రంలోని నరేంద్రమోడీ పాలనలో ప్రజాస్వామ్యం గొంతు నొక్కుతూ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కార్పోరేట్ శక్తులకు దాసోహం అయిందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రెడ్ కార్పెట్‌ను పరుస్తూ లక్షల కోట్ల రూపాయలను రాయితీలు ఇస్తూ ప్రజల సంక్షేమం మరిచి ప్రజాస్వామ్య గొంతును, ప్రజల గొంతుకను అణిచివేస్తూ కేంద్రం రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను తుంగలో తొక్కుతున్నదన్నారు. రచయితలను, కవులను, కళాకారులను, విద్యావేత్తలను అణిచివేస్తూ ప్రజాస్వామ్యం మంటగలుపుతున్నారని, కేంద్రంలో జాతీయవాదం పేరుతో హిందుత్వ ఎజెండాతో ముస్లిం, క్రిస్టియన్లు, కమ్యూనిస్టులపై విషం క్కుతూ ప్రశ్నించే గొంతుకను నొక్కుతున్నారని అన్నారు. నిరుద్యోగం, ఆకలి, దారిద్రం నిరంతరం పెరుగుతూ పేదలకు విద్య, వైద్యం అందక ప్రజలు ఆందోళనకు గురవుతున్నా కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని, పేదలు వేసుకున్న గుడిసెలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని ఆయన అన్నారు. ఆపరేషన్ కగర్ పేరుతో కేంద్రం ఆదివాసీలను హత్య చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాసుమియా, పనాసప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపల్లి రమేష్, గుంపెల్లి మునీశ్వరుడు, గుండె బద్రి, తోట చంద్రకళ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కందిక చెన్నకేశవులు, దండి ప్రార్థసారథి, మియాపురం గోవర్ధన్, పాలక కవిత, గడ్డం యాకయ్య, పిట్టల సతీష్, ఇల్లందుల సాంబయ్య, మమత, శైలజ, బాదరపోయిన గడ్డం నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## యువత పరివర్తన జీవితంలో మరో అవకాశం

**-ఎస్ఐ రఘుపతిరెడ్డి**

నర్సంపేట, జులై 15, ప్రభాతవార్త



యువతలో పరివత్తన రావడం జీవితంలో మరో అవకాశమని నర్సంపేట ఎస్ఐ రఘుపతిరెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేట యువ పరివర్తన కార్యాలయంలో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక విద్య, వృత్తివిద్య, శిక్షణ కార్యక్రమాల ఆవశ్యకతను సమర్థించడానికి నైపుణ్యం, కట్టుబడి ఉందని ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది యువకులు తగినంత నైపున్యాలు లేకపోవడం వల్ల స్థిరమైన ఉపాధిని పొందేందుకు ఇబ్బంది పడుతున్నందున పెరుగుతున్న యువత, నిరద్యోగ సంక్షోభానికి ప్రతిస్పందనగా ఈ చర్య జరిగిందన్నారు. ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం యువత నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన సంభాషణలు, వ్యూహాలను, ప్రేరేపించడంలో సమగ్ర పాత్ర పోషించిందని, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో యువత విజయం సాధించడానికి శక్తివంతం చేసే ఉత్తమ పద్దతులు, వినూత్న విధానాలు, భాగస్వామ్యాలను పెంపొందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ట్రైనర్ దివ్య, బ్యూటీషయన్ ట్రైనర్ రేహన, శివరామన్, శిక్షణ పొందుతున్న యువతి యువకులు పాల్గొన్నారు.

## బాలాజీ టెక్నో స్కూల్‌లో ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం

నర్సంపేట, జులై 15, ప్రభాతవార్త




మండలంలోని లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్‌లో ఎన్‌సిసి పదవ బెటాలియన్ ఆదేశాల మేరకు సోషల్ సర్వీస్ అండ్ కమ్యూనిటీ డెవలప్మెంట్‌లో భాగంగా ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ యండి రియాజూద్దీన్ ఆధ్వర్యంలో ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువతకు నైపుణ్యాలు చాలా అవసరమని నైపుణ్యాలతోటే భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు పాఠశాల దశ నుండే చదువుతో పాటు వివిధ రంగాల్లో నైపుణ్యాలను నేర్చుకోవాల్సిందిగా సూచనలు ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతలో నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి రాజీవ్ యువ వికాసం లాంటి అనేక సంక్షేమ పథకాలను అందించేందుకు అనేక కార్యక్రమాలను నైపుణ్య శిబిరాలను నిర్వహిస్తున్నాయని, వాటిని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచనలు ఇచ్చారు. విద్యార్థులు నైపుణ్యాల యొక్క ప్రాముఖ్యతను ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం 2025 యొక్క ఉద్దేశ: గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ టెక్నో స్కూల్ ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ యండి రియాజుద్దీన్, ఉపాధ్యాయులు భవానిచందర్, రమేష్, నర్సింహారెడ్డి, కృష్ణవేణి, అనిత, హేమతల, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సిత్ల భవాని వేడుకలు

నర్సంపేట, జులై 15, ప్రభాతవార్త

బొజ్జనాయక్‌తండాలో లంబాడీలు అత్యధిక భక్తి శ్రద్దలతో నిర్వహించుకునే సిత్లభవాని పండుగ గిరిజన సాంప్రదాయాలతో నృత్యాలతో రంగ రంగ వైభవంగా నిర్వహించుకున్నారు. పాడిపంటలు వర్షాలు సమృద్ధిగా కురువాలని పంటలు అత్యధికంగా దిగుబడి రావాలని భవానిని వేడుకున్నారు. తండాలో చిన్న పెద్ద అందరు కలిసి అమ్మవారికి ఎంతో భక్తితో మొక్కులు చెల్లించుకున్నారు. ఆ పరిసర ప్రాంతాల్లో మొక్కలు కూడా నాటారు. తండా పెద్దమనిషి అజ్మీర నారాయణ, అజ్మీర శ్రీను, భూక్య వీరన్న, భూక్య సారయ్య, భూక్య భద్రు, భూక్య జగ్గు, భూక్యగోడి, అజ్మీర సూరయ్య, అజ్మీర నందు, భూక్య రాజు, అజ్మీర తిరుపతి, భూక్య కల్‌పతి, మంగు. మోతిలాల్, పజ్రాకుమార్, నరేష్, బీఎన్‌తండా వారియర్స్, యూత్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మేకల సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

నర్సంపేట, జులై 15, ప్రభాతవార్త

గొర్రెల మేకల సహకార సంఘం(సొసైటి) ఎన్నికలు వెంటనే నిర్వహించాలని జీఎంపీఎస్ వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నర్సంపేట పట్టణ కేంద్రంలోని గెస్ట్ హౌస్‌లో జరిగిన జీఎంపీఎస్ నర్సంపేట మండల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా డా.కావటి విజయ, జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా కార్యదర్వి పరికి మధూకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గొల్ల కురుమలకు రెండు లక్షల రూపాయలతో గొర్రెల కొనుగోలుకు నగదు బదిలీ చేస్తామని హామిని ఇచ్చారని, సొసైటి సభ్యులు ప్రమాదవశాత్తు చనిపోతే ఆరు లక్షల రూపాయల నష్టపరిహారం ఇస్తామని హామీలు ఇచ్చి 20 నెలలు గడుస్తున్నప్పటికి ప్రభుత్వంలో ఏ ఎలాంటి స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.

**-నూతన కమిటి ఎన్నిక...**

గొర్రెల మేకల సహకార సంఘం నర్సంపేట పట్టణ గౌరవ అధ్యక్షులుగా బాషబోయిన శ్రీను, బోళ్ల రాజ్‌కుమార్, సలహాదారులుగా గాదం సమ్మయ్య, నానబోయిన కొమురయ్య, మండల అధ్యక్షులుగా రాజులపాటి సూరయ్య, ప్రధాన కార్యదర్శిగా దండి రాజు, ఉపాధ్యక్షులుగా తోటకూరి రాజయ్య, పైడిపల్లి కొమురయ్య, జక్కుల మల్లేష్, బోయిన సుధాకర్, సహాయ కార్యదర్శులుగా బూస రాజు, నానబోయిన సుమన్, తోటకూరి ఐలయ్య, గజ్జి కుమార్, నిమ్మల శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా పోతరాజు కుమార్, మేకల రాజన్న, బోషబోయిన వెంకన్న, కన్నబోయిన రాజయ్య, పండుగ అశోక్, సలుపుల ప్రభాకర్, మెరుగు కుమార్, తదితరులు మండల కమిటీ సభ్యులుగా ప్రకటించారు.



## తీన్మార్ మల్లన్నపై దాడి బీసీ భావజలంపై అగ్రకుల అహంకార దాడి

నర్సంపేట, జులై 15, ప్రభాతవార్త

తీన్మార్ మల్లన్నపై దాడి బీసీ భావాజలంపై అగ్రకుల అహంకార దాడిగానే భావిస్తున్నామని బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, బీసీ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ముంజాల రాజేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో బహుజన రాజ్యాధికార సమితి, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం హైదరాబాద్‌లో క్యూ న్యూస్ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. తీన్మార్ మల్లన్న ఇటీవల బీసీల కోసం ఒక కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటనను తట్టుకోలేని కల్వకుంట్ల కవిత బీసీ ముసుగులో మళ్లీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఎమ్మెల్సీ కార్యాలయంపై దాడులకు పాల్పడిన ఘటన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని ప్రజల మద్దతు కోల్పోయిన వారు ఇప్పుడు భౌతిక దాడులకే దిగి వస్తున్నారు. దాడులకు ప్రతిదాడులు జరుగుతాయి. మళ్లీ దొరల పాలన నడుస్తుందనే సంకేతంగా ముందుగానే మల్లన్న మీద మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఇందంత ఒక కుట్ర అన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ సభ్యత్వం రద్దు చేసి అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బీసీ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ముంజాల రాజేందర్‌గౌడ్, రాష్ట్ర సలహాదారులు రామగిరి యాదగిరిస్వామి, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ కొండా శ్రీశైలం, నర్సంపేట ఇంచార్జి ఓదెల సురేష్, నర్సంపేట టౌన్ ఇంచార్జి రామగిరి రవి, నర్సంపేట అధికార ప్రతినిధి ఓదెల విజయ్, సంబంధిత బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీల సంఘాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# యాక్షన్ ఫుల్ అభివృద్ధి నిల్

**అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం వెనుకబడి**

**గోరికొత్తపల్లికి ఎమ్మెల్యే చేసింది ఏమి లేదు**

**భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

*రేగొండ జూలై 16 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలవి యాక్షన్ తప్ప అభివృద్ధి లేదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు హమీద్ అధ్యక్షతన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరై మాట్లాడారు. కెసిఆర్ రైతుబంధు అంటే నాట్లు వేసే కాలమని, రేవంత్ రెడ్డి రైతు భరోసా అంటే ఎలక్షన్ కాలమని ఎద్దేవా చేశారు. గోరికొత్తపల్లి మండలానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేసింది ఏమీ లేదని అన్నారు. గోరి



కొత్తపల్లి మండల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ 2023లోనే జీవో తీసుకువచ్చామని గుర్తు చేశారు. మండల కేంద్రం ఏర్పాటైన వెంటనే ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయాలకు నిధులు కేటాయించి శంకుస్థాపన కూడా చేశామని గుర్తు చేశారు. ఇప్పటివరకు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయలేదని అన్నారు. వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్, కస్తూర్బా గాంధీ పాఠశాల, మహాత్మ జ్యోతి రావు బాపులే బాల బాలికల రెసిడెన్షియల్ స్కూల్, ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్ర ం ఏర్పాటు చేయాలని వాటికి నిధులు కేటాయించి భవనాలు కట్టించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు లను ఒక్కటే అడుగుతున్నాం, మేము మండలాన్ని తీసుకువచ్చా మీరు అభివృద్ధి చేసి చూపించండి అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను ప్రజలు మర్చిపోయారా రేవంత్ రెడ్డి కొత్త కొత్త డ్రామాలు వేస్తూ ప్రజలకు ఎంటర్టైన్మెంట్ రాజకీయం చూపిస్తున్నారని. సర్వే నంబర్ 391,821, 1652,1653 లోని భూములకు వెంటనే పట్టాలు ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మాజీ జెడ్పీ చైర్ పర్సన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మాట్లాడారు. తన మన భేదం లేకుండా అందరూ తెలంగాణ బిడ్డలేనని అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి ఇచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. యూరియా, ఎరువుల కోసం ధర్నా రైతులకు యూరియా, ఎరువులు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష ్యం వహిస్తుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ధర్నా, రాస్తారోకో చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ మండల నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఉచిత చేప పిల్లలకు బదులు నగదు అందించండి

**నాణ్యమైన చేప పిల్లలను తీసుకుంటాం**

**ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు**

**ఆకుల సుభాష్ ముదిరాజ్.**

*గణపురం జూలై 15 ప్రభాత వార్త*



ప్రభుత్వం నుండి వచ్చే ఉచిత చేప పిల్లలకు బదులు.. నగదు అందిస్తే నాణ్యమైన చేప పిల్లలను తీసుకుంటామని భూపాలపల్లి జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ కోరారు . ఆకుల సుభాషి మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ కాంట్రాక్టర్ల ద్వారా అందిస్తుందని.. ప్రభుత్వం మత్స్యకారులకు లబ్ధిచేసే విధానంలో ఒక గొప్ప ప్రతిష్టత్మక నిర్ణయం తీసుకోని ఉచిత చేప పిల్లల పథకం ముందుకు పోతుంటే. దానిని కొందరు కాంట్రాకర్లు నాసి రకం నాణ్యతలో నిబంధనలు పాటించకుండా చేప పిల్లల సరఫరా చేస్తున్నారని అన్నారు. ఈ విషయంపై గత సంవత్సరం అసెంబ్లీ వేదికగా చాలా విమర్శలు వచ్చాయిని, ఈ సారి ప్రభుత్వం మత్స్యకారులు పట్ల చొరవ చూపి ఉచిత చేప పిల్లలకు బదులు నేరుగా సహకార సంఘాలకు నగదు బదిలీ చేస్తే నాణ్యతతో కూడిన చేప పిల్లలను తీసుకుంటామని మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వం ను కోరారు.

# వర్షాలు కురవాలని రైతుల కప్పతల్లి ఆటలు గ్రామంలోని ఆలయాలలో ప్రత్యేక పూజలు

*గణపురం జులై 15 ప్రభాత వార్త*



వర్షాలు సమృద్ధిగా కురవాలని గణప సముద్రం సరస్సు అయకట్టు రైతులు మంగళవారం గణపురం మండల కేంద్రంలో కప్పతల్లి ఆటలు ఆడారు. మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి దేవాలయం నుండి సీతా, లక్ష ్మణ సమేత పట్టాభిరాముడిని ఊరేగింపుతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం గ్రామ దేవతల పూజలు నిర్వహించి పురవీధుల గుండా కొనసాగిన కప్పతల్లి ఆట పోచమ్మ తల్లి, దక్షి ణముఖ ఆంజనేయస్వామి దేవాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా పడాలని రైతులు వరుణ దేవుణ్ణి వేడుకున్నారు. పెద్ద సంఖ్యలో ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా పైళ్ల శాంతి కుమార్

*రేగొండ జూలై 16 ప్రభాతవార్త :*



సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా గోరి కొత్తపల్లి మండలం చిన్న కొడేపాక గ్రామానికి చెందిన పైళ్ల శాంతి కుమార్ ను ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు నియమించారు. రెండు రోజులుగా రేగొండ మండల కేంద్రంలో శంకర్ భూపాలపల్లి జిల్లా సిపిఐ ఐదవ మహాసభలను నిర్వహించారు. సమావేశం అనంతరం జిల్లా నూతన కమిటీ లు ఎన్నుకొన్నారు. జిల్లా సహాయ కార్యదర్శిగా శాంతి కుమార్ ను రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో రెండవసారి తనకి పదవి బాధ్యతలు అప్పగించిన పార్టీ ప్రతినిధి బృందానికి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం, పేద ప్రజల పక్షాన, వారి హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలు పోరాటం చేస్తానని అన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో సంకల్ప పూజా కార్యక్రమం

*భూపాలపల్లి, జూలై 15, ప్రభాతవార్త*

సకాలంలో వర్షాలు పడి రాష్ట్రము దేశములోని ప్రజలు పశుపక్షాధులు సమస్త జీవకోటి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని దొంగల రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా భూపాల్ పల్లి సుభాష్ కాలనీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో వర్షాలు సకాలంలో కురవాలని బిజెపి ఆధ్వర్యంలో సంకల్ప పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో వరుణ దేవుని యొక్క ఆశీర్వాదం కోసం వర్షాలు కురవాలని రామ పాదుకులకు సీతారాములకు వాసు అయ్యగారుచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి సంకల్పం నెరవేరాలని సీతారాములను ప్రార్థించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ కూడా వర్షాల కోసం భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించాలని అన్నారు. సమృద్ధిగా వర్షాలు పడితే రైతులు మనకోసం పండించే పంట చేతికి వస్తుందని రైతుల ఆనందంగా ఉంటేనే సమస్త జీవకోటి ఆనందంగా ఉంటుందని, కావున కనీసం మనం ప్రత్యక్షంగా రైతుల కోసం ఏమి చేయలేము కనీసం వర్షాలు పడాలని భగవంతుని ప్రార్థిస్తే రైతులకు అండగా ఉన్న వాళ్ళం అవుతామని అన్నారు. ప్రకృతి సస్య శ్యామలంగా ఉండడంకోసం ప్రతి ఒక్కరూ ప్రకృతికి అనకూలంగా జీవించాలని అన్నారు ప్రకృతి ఆగ్రహిస్తే ప్రజలు సంతోషంగా జీవించలేరని అన్నారు. వర్షాల కోసం ప్రతి ఒక్కరు భగవంతుని ప్రార్థించి భాగస్వాములు కావాలని ప్రజలను రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో బట్టు రవి, కంబాల రాజయ్య, సామల మధుసూదన్ రెడ్డి, కరివేద మనోహర్ రెడ్డి, ఊరటి మునేందర్, ్కచెం నరసింహమూర్తి, గుండె శీను పొన్నాల కొమురయ్య, తాండ్ర హరీష్, చెక్క శంకర్, శ్రీధర్, దొంగల కుమార్ తదితరులు పాల్గొన్నారు



# బాలికల భద్రత, మహిళా సాధికారతపై అవగాహన

*రేగొండ జూలై 16 ప్రభాతవార్త :*



గోరి కొత్తపల్లి మండలం జగ్గయ్యపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయలు గిరిధర్ కృష్ణ ఆధ్వర్యంలో బాలికల భద్రత, మహిళా సాధికారతపై అవగాహన శాసన నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి ఆదేశానుసారం మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది అనూష, మమత బాలికలకు, బాలురులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సాధికారత ఇన్చార్జి డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ అనూష ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులకు బేటి బచావో బేటి పడావో పథకం ముఖ్య ఉద్దేశం గురించి వివరించారు. ఆడపిల్లల యొక్క విద్య, సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్, అక్రమ రవాణా, బాల్య వివాహ నిషేధ చట్టం, లింగ సమానత్వం, మొబైల్ వాడటం వల్ల జరిగే నష్టాలు గురించి వివరించారు. 18 సంవత్సరాల లో పు పిల్లలు ఆపద సమయంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ను ఉపయోగించుకోవాలని సూచించారు. జగ్గయ్యపేట వివో మహిళా సభ్యులకు మహిళా హక్కులు, సేవలు, లింగ నిర్ధారణ చట్టం ఆడ మగ సమానమేనని, బాల్య వివాహాలు అరికట్టాలని, లింగ వివక్షత చూపవద్దని, సైబర్ నేరాలు వాటి వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. మహిళలు ఆపద సమయంలో వుమన్ హెల్ప్ లైన్ 181, వృద్ధులు 14567, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 నీ ఉపయోగించుకోవాలని అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడి సేవలు, న్యూట్రిషన్ ఫుడ్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ ఈ డబ్ల్యూ బ్ల్యు జెండర్ స్పెషలి మమత, అంగన్వాడీ టీచర్ రజియా బేధం, ఉపాధ్యాయులు, సి ఉమాదేవి, మహిళా సంఘం సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సరీ చట్టం నియమ నిబంధనలపై అవగాహన సదస్సు

<u>మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై15,ప్రభాతవార్త:</u>

నర్సిరీదారులకు నర్సరీ చట్టం నియమ నిబంధనలపై మంగళవారం స్థానిక రైతు వేధికలో జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న మాట్లాడుతూ నర్సరీలలో మేలైన యాజనామన్య పద్ధతులు పాటించాలన్నారు. రైతుల అంగీకారం తెలిపిన రకాలను, వ్యవసాయశాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల నారును పెంచాలన్నారు. నర్సరీ చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటించాలన్నారు. ఆరుబయట నర్సరీని పెంచవద్దని, నర్సరీ లైసెన్స్ లేకుండా నర్సరీ నుండి మిరప, కూరగాయలు విక్రయించవద్దని, నర్సరీ



నిబంధనలు పాటించని వారిపై పీడి యాక్టు నమోదు చేసి జైలుకు పంపడంతో పాటు జరిమానా విదించడం జరుగుతుందన్నారు. రైతులు తమ పొలం గట్లమీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్‌ఫామ్, పండ్ల తొటలలో అంతర పంటలుగా డాబాల మీద, రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగుచేసుకోవాలన్నారు. నూతన రకాల సాగు, ప్రొట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయడం, పసుపు అట్టాలు వాడడం, సిఫారసు చేసిన ఎరువులు వాడడం, పందిరిపై కూరగాయాల సాగు, ట్రెల్లిస్ మెథడ్‌లో టమాటాత సాగు తదితర పద్ధతులను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, క్రాంతికుమార్, నాగరాజు, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, శాంతిప్రియదర్శిని, శాంతిప్రియ, మానస, శ్రీనివాసరావు, సాయిప్రకాష్, పున్నమి, నర్సరీదారులు, రైతులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## బిసి బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలి

<u>మహబూబాబాద్ టౌన్,జూలై15,ప్రభాతవార్త:</u>



పార్లమెంట్‌లో 42శాతం బిసి బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన కార్యాలయ ఏవో పవన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీల 42శాతం రిజర్వేషన్‌పై తెలంగాణ బిజెపి పార్టీ స్పష్టత ఇవ్వాలన్నారు. రాష్ట్ర బిజెపి పార్టీ కేంద్ర బిజెపి పార్టీ వద్దకు వెళ్లి బీసీ బిల్లును ఆమోదింపజేయాలని లేనియెడల బిజెపి ప్రజా ప్రతినిధుల ఇల్లు ముట్టిడిస్తామని హెచ్చరించారు. తెలంగాణ అసెంబ్లీలో చేసిన బిసి రిజర్వేషన్ చట్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ 9లో చేర్చి అమలు చేయాలన్నారు. బీసీల ఆర్థికాభివృద్ధికి, చేతివృత్తుల వారికి చిన్న, మద్యతరహా పరిశ్రమలు నెలకొల్పడానికి చిరు మద్యతరహా వ్యాపారాలకు రూ.5లక్షల నుండి కోటి వరకు 50శాతం రాయితీతో రుణాలు మంజూరు చేయాలని, అందుకు బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వం గ్యారంటీగా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేషపల్లి నవీన్, రవి, శ్రావణ్, ప్రవీణ్, రమేష్, శివ, శ్రీను, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మాధవాపురం పాఠశాలకు సౌండ్‌బాక్స్ బహుకరణ

<u>మహబూబాబాద్ టౌన్,జూలై15,ప్రభాతవార్త:</u>



మండలంలోని మాధవాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.15వేల విలువైన జీబ్రానిక్స్ సౌండ్ సిస్టంను పీఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ మంగళవారం బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు వి.స్నేహలత మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు ఈ సౌండ్ సిస్టం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా బద్రినారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం నాగయ్య, పరమాత్మచారి, బాపురెడ్డి, సుజాత, సౌభాగ్య, హైమావతి, మమత, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ తొడుసు వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నామినేట్ పదవుల్లో అవకాశం కల్పించాలి

<u>గార్ల,జూలై15,ప్రభాతవార్త:</u>



ఇల్లందు నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం తాను చేసిన సేవలను గుర్తించి నామినెట్ పదవుల్లో తనకు అవకాశం కల్పంచాలని గార్ల కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు దనియాకుల రామారావు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ పాడి, యువజన శాఖ మంత్రి వాకాటి శ్రీహరిని కోరారు. ఈ మేరకు మంగళవారం సంబందిత మంత్రికి ధరఖాస్తును అందజేశారు.

## ఘనంగా తిర్లాపురంలో సీత్లపండుగ వేడుకలు

<u>గార్ల,జూలై15,ప్రభాతవార్త:</u>



మండలంలోని తిర్లాపురంతండాలో మంగళవారం సీత్లభవానిమాత పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. తండాలో మాలోతు బాలాజినాయక్, కారోబార్ భూక్య లక్ష్మణ్ ఆధ్వర్యంలో స్త్రీ,పురుషులు, యువకులు, పెద్దమనుషులు పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాలోతు బాలాజినాయక్ మాట్లాడుతూ పాడి పశువులు, పంటలు సంమృద్దిగా పండాలని, తండాలోని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సంమృద్దిగా కురువాలని కొరుకున్నట్లు తెలిపారు. ప్రపంచం మొత్తం పచ్చగా ఉంటూ విశ్వశాంతి కొసం సప్తభవాని మాతలను కొలిచే గిరిజన బంజారాల ఆరాద్య దైవం సీత్లభవాని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిచ్చనాయక్, మంగ్య, జయరాం, చిన్న లాల్‌సింగ్, ఆలియా, పూల్‌సింగ్, శంకర్, భద్రు, నెహ్రు, రమేష్, అమర్‌సింగ్, బాబురావు, రాంలాల్, యువకులు కిశోర్, ప్రసాద్, శేఖర్, శివాజి, వినోద్, శాంతికుమార్, మరాంలాల్, విజయ్, ప్రసాద్, మోహన్‌లాల్, తేజిత్, తండావాసులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

<u>భూపాలపల్లి, జూలై 15, ప్రభాతవార్త</u>



భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి చిన్న కుమారుడు పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం ఏరియా లోని మానసిక వికలాంగుల పాఠశాలలో పుట్టిన రోజు వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం దంపతులు పాఠశాల ఆవరణలో మొక్కలను నాటడం జరిగింది. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. తరువాత వారు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కుమారుడి పుట్టిన రోజున వేడుకలు ఇక్కడ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని మా కుమారుడికి ఆశీస్సులు అందించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవింద్ర దంపతులు, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, స్కూల్ మేడమ్ రజిత , పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్లకు అండగా నిలుస్తున్న నూతన అధ్యక్షుడు రఘోత్తం రెడ్డి

### రోడ్డు ప్రమాదానికి గురైన ఫోటోగ్రాఫర్ కు ఆర్థిక సాయం

<u>రేగొండ జూలై 16 ప్రభాతవార్త :</u>

నూతన జిల్లా అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టగానే ఫోటో గ్రాఫర్ల సంక్షేమం కోసం పని చేస్తూ అందరి మన్ననలను పొందుతున్నాడు ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షులు రఘోత్తం రెడ్డి. మంగళవారం రేగొండ మండలం కొడవటంచ గ్రామ ఫోటోగ్రాఫర్ సింగరి కిరణ్ ఇటీవల బైక్ పై నుండి కిందపడి కాలు ఫ్యాక్చర్ కావడం జరిగింది. ఇది తెలుసుకున్న నూతన జిల్లా అధ్యక్షులు బండ రగోతంరెడ్డి ఫోటోగ్రాఫర్ కు ఆపుద వస్తే నేనున్నానని భరోసానిస్తూ 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షులు జంబుల రఘు, ఫోటోగ్రాఫర్స్ జిల్లా కోశాధికారి ఎల్దండి రాకేష్, టేకుమట్ల మండల ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షులు దాసారపు సదానందం, ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజేందర్ నాయక్, కోశాధికారి బండి కమలాకర్, ఫోటోగ్రాఫర్స్ మోరే మొగిలి, మల్లె బోయిన స్వామి, సింగరి సతీష్, సామల సురేందర్ రెడ్డి, కోల రాజు, చుక్క ప్రశాంత్, పబ్బ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో యూరియా సిద్ధంగా ఉంది

### -రైతులు ఆందోళన చెందోద్దు

### -జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ

<u>మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:</u>

మహబూబాబాద్ జిల్లాలో 18మండలాలకు సరిపడా 7346మెట్రిక్ టన్నుల యూరియా, సీడ్స్, ఫర్టిలైజర్‌లో కావాల్సినవన్ని సిద్ధంగా ఉన్నాయని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుభరోసా, రుణమాఫి తదితర పథకాల ద్వారా రైతుల సంక్షేమం కోసం ఆహోర్నిశలు కృషిచేస్తుందన్నారు. కల్తీ ఎరువులు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సొసైటిల ద్వారా ప్రభుత్వ నిబందనల ప్రకారం ప్రతి ఒక్క రైతుకు ఎరువులు పంపిణీ చేయాలని, రైతులతో వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. డిమాండ్‌కు అనుగుణంగా యూరియా, ఇతర ఫర్టిలైజర్స్ సిద్దంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్‌లు మురళి, విజయ్‌చందర్, మహబూబాబాద్ మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



# జులై 16న కామ్రేడ్ చంద్రశేఖర్ వర్ధంతి

నెల్లికుదురు, జులై 15, ప్రభాతవార్త

విప్లవ పోరాట యోధుడు రైతు సంఘాల ఆలిండియా కోఆర్డినేషన్ నాయకుడు రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి జులై 16న కొత్తగూడెం జిల్లా ఇల్లందులో.. జరుగుతుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ నాయకులు జక్కుల యాకయ్య తెలిపారు.. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...జూలై 16న భద్రాది కొత్తగూడెం జిల్లా ఇల్లందులో జరుగు ..రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సభ నేడు పోస్టర్ను పెళ్లికూతురు మండలం మేతరాజు పల్లి లో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ విద్యార్థి దశ నుండే విప్లవోద్యమంలో చురుకుగా పాల్గొన్నాడని అన్నారు. 6దశాబ్దాల జీవితం 50 సంవత్సరాలు విప్లవోద్యమ కార్యకలాపాలలోనే నడిచిందని అన్నారు.



విప్లవోద్యమ అవసరాల రిత్యా అనేక జిల్లాలు మారటమే కాకుండా ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో రహస్య జీవితాన్ని సైతం ఎన్నో కష్టాలకు వచ్చి అనుభవించాడని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ మహానగరంలో జరిగిన చారిత్రాత్మక రైతాంగ పోరాటంలో కీలకపాత్ర పోషిస్తూ అనేక రాష్ట్రాలు తిరిగాడని అన్నారు. రైతాంగ పోరాట ప్రభావంతో వెనక్కి తీసుకున్న మూడు వ్యవసాయ చట్టాలను దొడ్డి దారిన నేడు మోడీ ప్రభుత్వం అమలుకు పునుకుంటుంటే రైతాంగ సమస్యలపై అపార అనుభవం ఉన్న రాయల చంద్రశేఖర్ లాంటి రైతు నాయకుడు లేని లోటు కనిపిస్తుందని అన్నారు. రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం తేవాలని, దేశంలో మతం ముసుగులో మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని దీనికి వ్యతిరేకంగా ప్రజా, విప్లవ ఉద్యమాన్నిఅభివృద్ధి చేయటంలో రాయల చంద్రశేఖర్ నిర్విరామకృషి సాగించాడని అన్నారు.

## పరిశాల పరిశుభ్రత తప్పనిసరి

నరసింహుల పేట,జూలై 15, ప్రభాతవార్త



పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని హెల్త్ సూపర్వైజర్ భీమా నాయక్ అన్నారు మంగళవారం మండలంలోని దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత ఆదేశాల మేరకు పెద్దనాగారం శివారు అజ్మీర తండా గ్రామ పంచాయతీ నందు వైద్య శిబిరం నిర్వహించి 53 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా భీమా నాయక్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేష్ చలపతిరావు ఈశ్వరమ్మ ఆశ లక్ష్మీ ్మ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నరసింహుల పేట,జులై 15, ప్రభాతవార్త.

పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష ్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని నర్సింహాపురం బంజర గ్రామపంచాయతీ పరిధిలోని సిసి రోడ్డు పనులను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కొచ్చిన అనంతరం ఇచ్చిన మాట ప్రకారం అధికారులకు వచ్చిన అనంతరం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందన్నారు దీంతోపాటు డోర్నకల్ శాసనసభ్యులు ఉప సభాపతి డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో నరసింహుల పేట మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏ ఈ సుగుణాకర్ గ్రామ శాఖ అధ్యక్షులు నీలం వెంకన్న నాయకులు అనిల్ శీను పరుశరాములు రవి వెంకన్న బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నర్సింహులపేట,జులై 15. ప్రభాతవార్త



మండలంలోని జయపురం గ్రామంలో నర్సింహులపేట పోలీస్ ల ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ జాగృతి బృందం వారిచే సోమవారం రాత్రి రాత్రి కళాజాత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జాగృతి బృందం సభ్యులు సతీష్ మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.మూఢనమ్మకాలు డయల్ 100,సీసీ కెమెరాల ఉపయోగాలు,చైన్ స్నాచింగ్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సాంకేతిక అంశాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,యువత మద్యం మత్తులో జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉంటున్నామని నర్సింహులపేట పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నెలకుర్తి అశోక్ రెడ్డి ఐలయ్య బొల్లం వాసు ఉప్పలయ్య గోపాల్ రెడ్డి జాగృతి సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## భౌతికయానికి ఘన నివాళులు

నెల్లికుదురు, జులై 15, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద తండాకు చెంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు బాదావత్తు శాంతమ్మ గారు అనారోగ్యంతో పరమవదించారు ఈ విషయాన్ని తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి , భౌతిక దేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు. బాలాజీ నాయక్ డిసిసి ఉపాధ్యక్షులు గారు మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఎల్లవేళలా తోడుగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుతోట సతీష్ ఆర్థిక సాయం చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షులు వీరన్న నాయక్ మధు శివలాల్ జంగా వంశీ శీను రాజు నాయక్ రమేష్ శ్రీనివాస్ సురేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# తొర్రూరు వార్త

## మేనేజర్ లేక బ్యాంక్ వినియోగదారుల ఇబ్బందులు

నెల్లికుదురు,జులై 15, ప్రభాతవార్త




మండల కేంద్రంలో ఉన్న ఒకేఒక్క బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,ప్రస్తుతం ఈ బ్యాంక్‌లో విధులు నిర్వహించిన మేనేజర్ హైద్రాబాద్‌లోని ఓ బ్రాంచికి బదిలీ కావడంతో,గత 10రోజులుగా సదరు బ్యాంక్‌కు మేనేజర్‌గా ఎవ్వరు విదుల్లో చేరకపోవడంతో కేవలం డిప్టెషన్ స్టాప్‌తోనే కాలం వెల్లదీస్తున్నారని,ఏ ఆర్దిక లావాదేవిల గురించి బ్యాంక్ వచ్చినా మేనేజర్ లేరు,ఈ పని మేము చేయలేమని వెళ్ళగొడ్తున్నారని పలువురు బ్యాంక్ వినియోగదారులు వాపోతున్నారు.మంగళవారం ఈ విషయంపై బ్యాంక్ ఇంచార్జీ మేనేజర్ నారాయణ విలేకరులతో మాట్లాడుతూ....మేము కేవలం వినియోగదారుల నుండి చెల్లింపులు,రైతుల క్రాఫ్‌లోన్ రుణాలు రికవరీ,రిషెడ్యుల్ మాత్రమే చేస్తున్నామని అంతేకానీ మహిళ రుణాలు,ఇతరత్రా బ్యాంక్ లావాదావీల వంటి వాటిని బ్యాంక్ మేనేజర్ ఉంటెనే సాద్యం మౌతుందని,బ్యాంక్ మేనేజర్ కోసం మేము వేచి చూస్తున్నామన్నారు.ఏది ఏమైన వినియోగదారులను ఇబ్బందులకు గురిచేయకుండా తక్షణమే బ్యాంక్ మేనేజర్ విదుల్లో చేరె విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని వినియోగదారుల ఇబ్బందులను తీర్చాలని కోరుతున్నారు.

## విద్యార్థులకు ఎఫ్ ఆర్ ఎస్ నమోదు

నరసింహుల పేట.జూలై 15, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిరోజు ఎఫ్ఆర్ఎస్ నమోదు తప్పనిసరి అని పెద్ద నాగారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు భూక్య లచ్చు నాయక్ అన్నారు మంగళవారం పెద్దనాగరం కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీపీ ఎస్ అమీర్ తండా పాఠశాలలో ఉపాధ్యాయుడు బ్రహ్మచారి నిరక్ష ్యంతో ఎఫ్ఆర్ఎస్ నమోదు చేయకపోవడంతో జిల్లా విద్యాశాఖ అధికారి నోటీసు జారీ చేయడంతో పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ నమోదు చేసి ప్రతి ఒక్కరు బాధ్యత వివరించడంతోపాటు సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సిఆర్పి నాగేష్ అంగన్వాడీ టీచర్ రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ నూతన కమిటీ ఎంపిక

నరసింహులపేట, జూలై 15, ప్రభాతవార్త



శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా దూరు యాకయ్య ఉపాధ్యక్షుడిగా రేఖ కిషోర్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా సమ్మెట రమేష్ గౌడ్ కోశాధికారిగా ఏర్పుల యాకన్న సహాయ కార్యదర్శిగా ఎస్కే మై పాషా ను గౌరవ సలదారులుగా కొండబత్తిని రమేష్ బండపల్లి రవి బత్తుల రమేష్ సమ్మెట శీను బొమ్మగాని సురేష్ అంకం రామకృష్ణ మేకల సుధాకర్ ధర్మారపు బాబు ఎల్లావుల శేఖర్ ను ఎన్నుకున్నట్టు వారు తెలిపారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు యాకయ్య మాట్లాడుతూ తన ఎంపిక కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలియజేస్తూ పాటు ఆటో యూనియన్ సంస్థల పరిష్కార సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన వారికి భరోసా కల్పించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

*గంగారం జూలై 15 ప్రభాతవా*

ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ మంగళవారం గంగారం మండలం పరిధిలోని దుబ్బగూడెం, కామారం,మర్రిగూడెం, కోమట్ల గూడెం,గంగారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డుల ను పరిశీలించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలం సీజన్లో ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించే కార్యక్రమాలను క్షేత్రస్థాయి సిబ్బందిని కల్పించాలని వారికి అవసరమైన సలహాలు సూచనలను ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే ప్రజలకు కీటక జనిత వ్యాధుల పైన అవగాహన కల్పించి ఒకవేళ ఎవరికైనా మలేరియా, డెంగ్యూ, పాజిటివ్ నిర్ధారణ అయితే వారికి పూర్తిస్థాయి చికిత్స అందించవలెనుఅంతేకాకుండా అసంక్రమణ వ్యాధుల పైన 30 సంవత్సరములు దాటిన వారందరికీ రక్తపోటు,షుగర్ వ్యాధుల పైన స్క్రీనింగ్ చేసి ఒకవేళ నిర్ధారణ జరిగినట్లయితే వారికి క్రమం తప్పకుండా మందులను అందించాలని



ఆయుష్మాన్ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్ ఎల్ హెచ్ పి లు గ్రామాలలో క్యాంపులను ఏర్పాటు చేసి ఆర్డిటి పరీక్షలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్ ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ సూపర్వైజర్ రత్నకుమారి స్థానిక హెచ్ పి లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ముత్యాల చంద్రకాంత్

*భువనగిరి రూరల్ జూలై 15 ప్రభాతవార్త:*

పట్టణ కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం గ్రామ పంచాయతి కారోబార్ ది బిల్ కలెక్టర్ల జిల్లా సమావేశం నిర్వహించారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా వడ్డెబోయిన వెంకటేశం ఆధ్వర్యంలో జిల్లా కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది.జిల్లా అధ్యక్షులుగా ముత్యాల చంద్రకాంత్,ఉపాధ్యక్షులు దేవల్ల స్వామి, ప్రధాన కార్యదర్శిగా గాదెపాక రమేష్కోశది కారిగాబాస్కర్ ఈశ్వర్,ప్రచార కార్యదర్శిగా వంగ రాములు,కార్య వర్గ సభ్యులుగా భూపతి బాల్ చందర్,దేశాపాక అంజయ్య,చింత కింది రమేష్,లింగాల సోమన్న,భూడిద రాములు, బాలచందర్,బాలరాజ్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## 17న వాహనాల వేలం

*గూడూరు, జూలై 15, ప్రభాతవార్త*

ఈనెల 17న గూడూరు ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు సిఐ భిక్షపతి తెలిపారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన ఒక అశోక్ లేలాండ్ వాహనం, ఒక ఆటో, 8 రోడ్ వర్తి ద్విచక్రవాహనాలను, స్క్రాప్ వాహనాలను వేలం వేయనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు స్వయంగా నేరుగా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న వాహనాలను చూసి వాహనాల వారీగా వేలం నిర్వహించే రోజు ఉదయం 10 గంటల లోపు ఇఎండిలు చెల్లించవచ్చని తెలిపారు.

## బొద్దుగొండ సబ్‌స్టేషన్‌ను పట్టించుకోండి

*గూడూరు, జూలై 15, ప్రభాతవార్త*

మండలంలోని బొద్దుగొండ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్వహణకు సంబంధించి అధికారుల పర్యవేక్షణ కరవైందని కొల్లాపురం మాజీ సర్పంచ్ జిల్లా యాకయ్య ఆరోపించారు. ఈ సబ్‌స్టేషన్ పరిధిలో చినుకు పడితే సరఫరా ఆగిపోతుందని, సిబ్బంది కొరత ఉందని తెలిపారు. ఒక ప్రైవేటు ఉద్యోగి మాత్రమే హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్నాడని, అతను కూడా నెల రోజుల క్రితం విద్యుద్ఘాతానికి గురై ప్రాణాపాయం నుండి బయట పడి ఇటీవలే కోలుకుంటున్నాడని, అయినప్పటికీ అతను పని చేస్తున్నాడని తెలిపారు. సబ్‌స్టేషన్‌లో ఉండే ఆపరేటర్ వినియోగదారులు ఫోన్ చేస్తే స్పందించే పరిస్థితి లేదని ఆరోపించాడు. ఇప్పటికైనా అధికారులు బొద్దుగొండ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

## లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

*తుంగతుర్తి. జూలై 15. ప్రభాతవార్త*

లయన్స్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లయన్స్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా పాలవరపు సంతోష్, ప్రధాన కార్యదర్శిగా పులుసు వెంకటనారాయణ, కోశాధికారిగా గుండగాని రాములు, ఉపాధ్యక్షులుగా తల్లాడ కేదారి, కార్యదర్శిగా ఎనగందుల గిరి, కోఆర్డినేటర్లుగా ఒరుగంటి శ్రీనివాస్ ,రవీందర్ రెడ్డి , తాళ్లపల్లి యాదగిరి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గుడిపూడి వెంకటేశ్వరరావు , ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్ రావు,దోసపాటి గోపాల్, సతీష్ కుమార్, కె.వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి అధికారులకు జాతీయస్థాయి శిక్షణ.

*తిరుమలగిరి జూలై 15 ప్రభాతవార్త.*

బూత్ స్థాయి అధికారులకు జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం తిరుమలగిరి హైస్కూల్లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల తిరుమలగిరి మండలంలోని బూత్ లెవెల్ అధికారులకు ఓటర్ లిస్టులో ఉన్న డబుల్ మరియు చనిపోయిన వారి జాబితాను మొత్తం సవరణ చేయాలని మంగళవారం నాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో శిక్షణ ఇచ్చారు తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా ఓటర్ లిస్టులో పరిశీలించాలని ఎట్టి పరిస్థితిలోనూ డబల్ ఉండకుండా సరిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ తహసిల్దార్ ఎస్ కే జాన్ మహమ్మద్ మాస్టర్ ట్రైనర్స్ అశోక్ రెడ్డి,సత్యనారాయణ బి ఎల్ వో సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## జాతీయవాదంతో పని చేస్తున్న టిపియుఎస్



*కేసముద్రం, జూలై 15, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) జాతీయవాదంతో పని చేస్తున్న ఏకైక ఉపాధ్యాయ సంఘమని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మంగళవారం నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. జాతీయ స్థాయిలో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షణిక్ మహా సంఘ్‌కు అనుబంధంగా తెలంగాణ రాష్ట్రంలో టిపియుఎస్ కొనసాగుతున్నదన్నారు. ఈ సంఘ సభ్యులు విద్యార్థుల్లో జాతీయభావం, దేశభక్తి పెంపొందించడమే లక్ష్యంగా పని చేస్తారని అన్నారు. ఇందులో సభ్యత్వం తీసుకోవడమంటే జాతీయభావాన్ని బలపరచడమేనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాగి సోమనర్సయ్యచారి, వోమ సంతోష్, కేసముద్రం, ఇనుగుర్తి మండలశాఖల అధ్యక్షులు మండల్ రాజు, సామల రమేష్‌లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

*నాగారం జూలై 15 ప్రభాతవార్త.*

నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్ మాట్లాడుతూ వర్ష కాలంలో ఇంటి పరిసరాలలో నిల్వ నీటిలో దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని కుట్టడం వలన మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా లాంటి వ్యాధులు వ్యాప్తి చేస్తాయని అని అన్నారు.వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన కలుషితమైన ఆహారం పదార్థాలు ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన టైఫాయిడ్ నీళ్ల విరేచనాలు బంక విరేచనాలు కలరా సంభవించే ప్రమాదం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు.వర్ష కాలం లో వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని సూచించారు..సూపర్ వైజర్ రామచంద్రు పార్వతి సంధ్య ఉపాధ్యాయులు ఆశ కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చెక్ బోన్స్ కేసు లో నిందితుడికి మూడు నెలల జైలు శిక్ష

*.తుంగతుర్తి . జూలై 15ప్రభాతవార్త.*

చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి మూడు నెలల జైలు శిక్ష ,నష్టపరిహారం నాలుగు లక్షల రూపాయలు బాధితుడికి అందించాలని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎం .డి గౌస్ పాషా మంగళవారం తీర్పునిచ్చారు.కేసు వివరాలో కి వెళ్తే సూర్యాపేట జిల్లా తిరుమలగిరి చెందిన మండడి సోమేశ్వర్ రెడ్డి వద్ద 15012017 నాడు నల్గొండ జిల్లా నల్గొండ మండలం దండంపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన వీరయ్యకు 3,00,000/ హ్యాండ్ లోన్ ఇచ్చాడు.అతను తిరిగి ఇవ్వకపోవడంతో 01 082017 నాడు తుంగతుర్తి కోర్టులో కేసు వేసినాడు . కోర్టులో వాది, ప్రతివాదుల వాదోపవాదాలు విన్న తర్వాత జడ్జి ముద్దాయి మల్లె బోయిన వీరయ్య కు నాలుగు లక్షలు రూపాయలు ,మూడు నెలల జై శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

## మండల కుమ్మరి సంఘం కన్వీనర్ గా బొడ్డుపల్లి సైదులు

*రామన్నపేట, జూలై 15 ప్రభాతవార్త*

మండల కుమ్మరి సంఘం కన్వీనర్ గా బొడ్డుపల్లి సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన జిల్లాల సంఘం కమిటీ సమావేశంలో ఈ మేరకు సంఘం జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ప్రకటించి నియామక పత్రాలను అందించారు. అలాగే సంఘం మండల కో కన్వీనర్ గా కొయ్యకూరి సైదులు లను వీరితోపాటు రామన్నపేట మండల సభ్యులుగా సిలివేరు సురేష్ స్వామి, పూసుకురి నాగరాజు, తాడూరు జంగయ్య, రాచకొండ నరసింహులులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంఘం జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. కుమ్మరి కులాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని గ్రామ గ్రామాలలో ఉన్న కుమ్మరులను ముందుకు తీసుకురావాలని, కుమ్మరుల హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కో కన్వీనర్ ఒరుగంటి గోపాల్ , జిల్లా సభ్యులు తాడూరు ఆంజనేయులు, తాడూరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి , ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

*.చివ్వేంల జూలై 15 ప్రభాతవార్త:*




మండల పరిధిలోని మున్యా నాయక్ తండ గ్రామం లో హెచ్ఐవి బారిన పడకుండా ప్రజలందరికీ అవగాహన కల్పించాలని డా. భవాని సూచించారు. మున్యా నాయక్ తండ గ్రామ ప్రజలకు మంగళవారం అడ్వకేసి సెన్సిటైజేషన్ సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు జిల్లాలో తాము చేస్తున్న కార్యక్రమాలకు అందర్నీ సహకరించాలని కోరారు. అనంతరం సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ హెచ్చి నరేష్ మాట్లాడుతూ.. హెచ్ఐవి ఎయిడ్స్ అండ్ హెపటైటిస్ బి హెపటైటిస్ సి సిఫిలిస్ టీవీ గురించి వివరించి హెచ్ఐవి యాక్ట్ 2017 పై అవగాహన కల్పించారు అనంతరం పిహెచ్ వైద్యాధికారిని భవాని మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో హెచ్ఐవి స్క్రీనింగ్ పెంచాలని గుర్తించి వెంటనే వారిని సంపూర్ణ సురక్ష కేంద్రంలో నమోదు చేయించాలన్నారు. .ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ భవాని, డా. శశాంక్ , ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంపిఒ దయాకర్, ఐసిడిసి సూపర్వైజర్ సునీత పంచాయతీ కార్యదర్శి సునీత గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పాండు, డి.ఎస్.ఆర్.సి కౌన్సిలర్ రాజన్ సర్ సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఎంపిహెచ్ఎస్ టిఎస్జీవో రామచంద్రయ్య, ఆశా వర్కర్స్ ఏ నేమ్స్ సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ హెచ్ నరేష్ ఔట్రీచ్ వర్కర్ పి నరేష్ అండ్ డి ఉపేందర్ అంగన్వాడి టీచర్ ఆయాలు పాల్గొన్నారు.

# రెవెన్యూ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్‌కుమార్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను అతి త్వరగా పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్(రెవెన్యూ)లతో సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్‌కుమార్ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పురోగతిపైన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో వచ్చిన



దరఖాస్తులకు సంబందించిన క్షేత్రస్థాయి విచారణ త్వరగా పూర్తి చేయాలన్నారు. సరిపడు సిబ్బందిని నియమించుకొని యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. సాధ్యమైనంత వరకు అన్ని దరఖాస్తులను పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. అలాగే దరఖాస్తుదారులకు సరైన సమాచారం అందించాలన్నారు. అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లతో, అన్ని మండలాల తహసీల్దార్‌లతో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ గూగుల్ మీటింగ్ ద్వారా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీత గడువులో దరఖాస్తుల పరిష్కారం పూర్తి కావాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ బచ్చన్నపేట తహసీల్దార్ కార్యాలయన్ని సందర్శించి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఇప్పటివరకు ఎన్ని పరిష్కరించారు, ఏ విధంగా పరిశీలిస్తున్నారు, తదితర అంశాలను తహసీల్దార్‌ను అడిగి తెలుసుకొని తగు సూచనలను జారీ చేశారు. వీసీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరెట్ ఏఓ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్.ఐ.సీ కార్యాలయంలో ఆ డివో తీరు సపరేటు

**-పనిచేస్తున్న ఉద్యోగులతో టెబుల్‌పై కూర్చొని బాతాకాని**

**-కొంతమంది ఉద్యోగస్థులు సమయపాలన పాటించడం లేదంటూ ఆరోపణలు**

**-వారు ఆడిందే ఆట.. పాడిందే పాట**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జీవిత బీమా సంస్థలో ఆ డివో తీరు సపరేటు. తాను తన వృత్తిని సక్రమంగా నిర్వహించకుండా కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల సమయాన్ని వృధా చేస్తూ వారి పనికి ఆటంకం కలిగించే విధంగా వ్యవహరించడంతో పలువురు విమర్శిస్తున్నారు. డివోకు ఏదైనా పని ఉంటే సదరు ఉద్యోగి ఎదురుగా కూర్చొని పని చేయించుకోవాలని గాని కుర్చీ ఖాళీగా ఉన్నా ఉద్యోగుల టేబుల్‌పై దర్జాగా



కాళ్లు ఊపుకుంటూ కూర్చొని వారి పనికి ఆటంకం కలిగిస్తున్నారని వచ్చిన పాలసీదారులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వ్యక్తుల వల్ల సక్రమంగా ఉద్యోగాలు చేసే వారు కూడా ఇలా తయారయ్యే అవకాశం ఉందని వారు విమర్శిస్తున్నారు. అదేవిధంగా కార్యాలయానికి కొంతమంది ఉద్యోగులు సమయపాలన పాటించకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. ఉదయం 10.00గంటలకు వచ్చి సాయంత్రం 5.30గంటల వరకు ఉండాల్సి ఉంది. కాని ఇక్కడ అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ఉదయం 10.00గంటలకు వచ్చి బయెమెట్రిక్ వేసి కొంతమంది సొంత పనులపై బయట తిరిగి వస్తారని, మరల సాయంత్రం 5.30గంటలకు బయెమెట్రిక్ వేస్తే ఉద్యోగులకు వారివారి హోదాలను బట్టి కాన్‌క్రెన్షియా వస్తుంది. దీనికి అనుగుణంగా కొంతమంది సమయపాలన పాటిస్తుంటే మరికొంతమంది మాత్రం బయెమోట్రిక్ కొరకే వస్తున్నట్లు వ్యవహరిస్తున్నారు. ఉద్యోగుల పనులకు ఆటంకం కలిగించే వారితో పాటు సమయపాలన పాటించని ఉద్యోగులు ఇకనైనా సమయపాలన పాటించి పాలసీదారులకు సేవలు చేయాలని పలువురు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వం మారినా కనిపించని శీతల గిడ్డంగులు

**-అటకెక్కిన స్థల సేకరణ**

*చిన్నగూడూరు,జూలై15,ప్రభాతవార్త:*

రైతులు పండించిన పంటను నిలువ చేయడానికి, వ్యవసాయ ఉత్పత్తులు, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్ల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిడ్డంగుల సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. గత ప్రభుత్వం ప్రతి మండలంలో గిడ్డంగులను నిర్మించడానికి అనుమతి ఇవ్వగా నూతనంగా ఏర్పడ్డ చిన్నగూడూరు మండలానికి కూడా అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో చిన్నగూడూరు మండలంలో రైతన్నలు తాము పండించిన పంటను నిలువ చేసుకోవడానికి గిడ్డంగులు నిర్మిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. గిడ్డంగులు నిర్మించడానికి మార్కెటింగ్ శాఖ ద్వారా స్థల సేకరణ కోసం ప్రయత్నించగా మండలకేంద్రంలో కాకుండా మరెక్కడో వేయాలని ప్రయత్నాలు చేయడం వలన మండలకేంద్రంలో ధర్నాలు చేశారు.

**-అటకెక్కిన స్థల సేకరణ:**

నూతన మండలానికి వ్యవసాయ గిడ్డంగుల సంస్థ కేటాయించిన గిడ్డంగులు నిర్మించడానికి ప్రభుత్వ భూమి కోసం స్థల సేకరణ విషయంలో సర్వే చేయగా కొంతమంది మండలకేంద్రంలో నిర్మించాలని ఆ సమయంలో ధర్నాలు కూడా చేయడం జరిగింది. ప్రభుత్వ అధికారులు గిడ్డంగులను పెద్దల ఒత్తిడి వలన గిడ్డంగులు నిర్మించడానికి మండలకేంద్రంలో సరైన స్థలం లేదనే సాకుతో మధ్యలోనే వదిలేశారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని మండలకేంద్రంలో గిడ్డంగుల నిర్మాణానికి తొద్పడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. మండలకేంద్రంలో ఇలాంటి గిడ్డంగులు నిర్మిస్తే మండలం అభివృద్ధి బాటలో నడుస్తుంది. ఇలాంటి ప్రభుత్వ సంస్థలు వస్తే మండల అభివృద్ధి జరుగుతుందని మండల ప్రజల ఆకాంక్ష. ప్రభుత్వం మారి సంవత్సరం గడుస్తున్నా దానిపై ఎటువంటి చర్చ లేకుండా వచ్చిన గిడ్డంగుల నిర్మాణాల విషయంలో అడుగు ముందుకు పడకపోవడంతో ఆశ్చర్యానికి గురవుతున్న ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధి స్పందించి మండలకేంద్రంలో అభివృద్ధికి బాటలు వేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆగమ్యగోచరంగా మారిన రైతుల పరిస్థితి..!

*బచ్చన్నపేట, జూలై 15 ప్రభాతవార్త :*



వానాకాలంలో ఎండాకాలాన్ని తలపిస్తురైతుల పరిస్థితి అగమ్య గోచారం మారింది అనిసిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండలకమిటీ ఆధ్వర్యంలో బసిరెడ్డిరెడ్డి, కేసిరెడ్డిపల్లి, కోడవటూరు గ్రామాలలో ఎండిపోయిన వరి పంటలను వరి నారులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాల నుండి బచ్చన్నపేట మండలంలో వర్షాలు సక్రమంగా పడక భూగర్భ జలాలు అడుగంటిపోయి వేసిన వరిపంటలు గతంలో ఎండిపోయి అనేక అవస్థలు పడుతున్నా ఈ వర్షాకాల సీజన్లో 40శాతం కూడా రైతులు నాట్లు వేయలేదని, వానాకాలం కోసం ఎదురుచూస్తూ పోసిన వరినార్లు ముదిరిపోయి రైతులు నాట్లు వేయలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం రైతులకు ప్రత్యామ్నాయ విధానాలు ఏర్పాటు చేయాలని, ఉచితంగా రైతులకు విత్తనాలు ఎరువులు అందించి ఆదుకోవాలని, గోదావరి నీటిని దేవాదుల ప్రాజెక్టుల ద్వారా వెంటనే రిజర్వాయర్లు నింపి చెరువులు కుంటలు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే రైతులను ఆదుకోవాలని, లేనియెడల సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు మీన్నలాపురం ఎల్లయ్య, అన్నె బోయిన రాజు, పర్వతం నరసింహులు, రామగల అశోక్, బోడపట్ల బాలరాజు, రాళ్ల బండి కనకచారి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణి చేసిన మార్కెట్ చైర్మన్

*నెక్కొండ, జులై 15, ప్రభాతవార్త*



నెక్కొండ పట్టణానికి చెందిన పొట్టపల్లి వీరస్వామి, ఒర్సు సమ్మక్క సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ పంపిణి చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరు సాయికృష్ణ, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్ మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరబోయిన రమేష్, మండల నాయకులు గుంటుపల్లి ప్రభాకర్‌రావు, కక్కెర్ల నాగయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీకాంత్, బత్తుల చిన్న సుబ్బారెడ్డి, తాళ్లపల్లి భాస్కర్, నేతుల సారంగపాణి, బండి చిన్ని పెద్దకాసు మల్లయ్య, గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

*నెక్కొండ, జులై 15, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో రేషన్ బియ్యం పట్టుబడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. టాస్క ఫోర్సు సీఐ పవన్, ఎస్ఐ మహేందర్ సంయుక్తంగా దాడులు నిర్వహిస్తున్న క్రమంలో మండంలోని చిరుధాన్యాల కొనుగోలు వ్యాపారస్తుడు గోనెపల్లి జితేందర్‌రెడ్డి నిలువ వుంచిన 37 క్వింటాళ్ల రేషన్ బియ్యం 28 కింటళ్ల బ్రోకేన్ రైస్ బోడ వెంకన్న, బోడ వెంకన్న వద్ద 16 క్వింటాళ్లు మొత్తం రూ.3,43, 200 విలువ గల బియ్యాన్ని డీసీఎం డ్రైవర్ల యజమానులపై కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు సివిల్ సప్లే అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్సు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.